16558



దీపావళి


★

అభివందనములు

★

సంపాదకుడు

# చాచా నెహ్రూ



మళ్ళీ వచ్చిందీ !
మనకెంతో నచ్చింది
పసిడి పలుకుల
బాలల్లారా
భావిభారత
పౌరుల్లారా ॥మళ్లీ॥

చాచా నెహ్రూ
జయంతి నేడే
బాలల దినమూ
ఈనాడే

దుష్టులు చేసిన
దురాక్రమణమూ
శాంతిదూత శ్రీ నెహ్రూ నేత

నాయకత్వమున
నడుంబిగించి
ప్రతిఘటింతమూ


ఫక్కున నవ్వే
భారత ప్రధాని
చాచా నెహ్రూ
చాలాకాలం
జీవించాలని
భగవంతుణ్ణి
ప్రార్థన చేదాం ॥మళ్లీ॥

పి. రాధాకృష్ణ

పేజి 4

# పిట్టతగవు పిట్టతగవు పిల్లితీర్చింది

ఒక పిట్ట మాంసపుముక్కను మహా నిర్భయంగా తింటున్నది. అదేమో అజాగ్రత్తగా ఉన్నదనుకొని మరోపిట్ట వడుపుచూచి ఆ మాంసపు ముక్కను గబక్కన కాజేయచూచింది. రెండు పిట్టలకూ ఆ మాంసపు ముక్కకోసం జంటయుద్ధం సాగింది. ముక్కులతో రక్కుకొంటూపిట్టలు రెండూ కొట్టుకొంటున్నవి. పిల్లివస్తాదీ రెండు



పిట్టల కొట్లాటనూ దూరాన్నుంచి తొంగిచూస్తున్నది. మెల్లగా ఆ పిల్లివస్తాదు తగవు తీరుస్తానంటూ నమ్మించి నడిమికి వచ్చింది. మొదటి పిట్ట పిల్లివస్తాదు నామాంసపు ముక్కను నాకిప్పిస్తుందని నమ్మి దొమ్మిమాని దూరంగా పోయింది. మీసాలు దువ్వుతూ పిల్లివస్తాదు మీదపడి రెండోపిట్టను చెదరగొట్టింది. అది దూసుకొని దూరానికి పోజూచిందిగాని పట్టుకొని ఈక కీకా తోకకు తోకా పీకి పాకంపెట్టింది పిల్లివస్తాదు. చిక్కులేకుండా మాంసపు ముక్కను చేత చిక్కించుకొన్నది. గటుక్కున మింగివేసింది. అంతట పిల్లివస్తాదు పిల్లియు దొరగారైనారు. పక్కనున్న కుక్కలూ నక్కలూ బళాబళీ అన్నవి.

అమానుల్లా బాచ్చా సాకూలు ఆఫ్గనిస్థానం కోసం యుద్ధం చేస్తుండగా నాదిర్ఖానుగారు తగవు తీర్చవచ్చారు. అమానుల్లాగారికి




అన్య దేశవాసం, బాచ్చా సాకూకు ప్రాణాపాయం కల్పించి నాదిర్ఖాను గారు ఆఫ్గనిస్థానపు మాంసపు ముక్కను గుటుక్కున గొంతుకలో వేసుకొని గుటకాయ స్వాహా చేసారు. నాదిర్ఖానుగారు నాదిర్షా గారైనారు. పక్క రాజ్యాలవారి ప్రశంసలకు ప్రాతమైనారు. దగ్గు జబ్బుగల నాదిర్షాగారీ మాంసపు ముక్కను జీర్ణించుకోగలరో లేరో ఇకమీాద తెలియాలి.

కడుపు అడుచుకొని గర్భచ్ఛేదం చేసుకొన్న గాంధారిదేవి గారు పుట్టిన గాంధారదేశమే ఆఫ్గనిస్థానమనగా ; ఆఫ్గనిస్థానమునకు ముఖ్యపట్టణము కంధహార్ ; అనగా గాంధార మన్నమాటే.

# మాయానందం

'ఆనందం' మా అబ్బాయి; ఇప్పటికి అయిదేళ్ల క్రిందట అరవదేశంలో వాడు పుట్టాడు. వేడుకలు, వేళాకోళాలు, వెక్కిరింపులు, నవ్వులాటాలు, మా ఆనందానికి పుటకకు మునుపే పుట్టినవి. ఆగర్భ హాస్యగాడు వాడు. వాడి ఆనందహాస్యాలను విని అరవసోదరు లందరూ "ఆనంద వికటన్" అని వాడికి నామకరణం చేశారు. ఆనంద వికటన్ పేరు విననివారు, వాడి హాస్యా లెరగనివారు అరవ దేశంలో లేరు. అయిదేళ్లలోనే అంత అసాధ్యుడైనాడు వాడు.

తెలుగు దేశంలోకూడా తిరుగుతాను తీసుకొని వెళ్లమంటున్నా డిప్పుడు ; నేర్పు ఉంటే తిరుగు నాయనా అయ్యే ఖర్చులిస్తానన్నాను. మా "ఆనందం" ఇప్పుడాంధ్రదేశ సంచారం ఆరంభిస్తున్నాడు. పేరు ఆనంద మైనట్టు వీడి నడివడికూడా ఆనందంగానే ఉంటుంది. వేళా కోళాలు చేస్తాడనీ, వెక్కిరిస్తాడనీ వీడిమీద మీరు కోపగించుకోవద్దు. మహాయోగి, బాలుడివలె, పిచ్చివాడివలె, పిశాచ గ్రస్తుడివలె, వర్తి స్తాడట ; అట్లాగే మా ఆనందం కూడా పసివాడై అవకతవకలు, అసందర్భాలు, ఆడుతున్నట్టు కనిపించినా వాడి ఆటల్లో, మాటల్లో అంతర్వాహినులుగా సత్యము, జ్ఞానము, ఆనందము, సాగుతూనే ఉంటై.

'మాయానందం' అని తలవ్రాతను చూచి, మాయా+ఆనందము అని పదచ్ఛేదం చేసి మాయే ఆనందమని, ఆనందమనే పేరే మాయ అని, ఇంకా ఏమేమో అని అనేకార్థాలు తీయకండి బాబుల్లారా! పండితుల్లారా!

చిన్నయసూరి నెంత పొమ్మన్నా అప్పుడప్పు డడ్డంవచ్చి కంఠం పట్టుకుంటూ ఉంటాడు. మా+ఆనందం. అనే పదాలను కలిపి నప్పుడు మధ్య యడాగమం వచ్చి "మాయానందం" అయిందిగాని, అది మాయా+ఆనంద పదాలకైన సమాసంగాదు. యడాగమాల హడావిడి మా ఆనందానికి గిట్టదు. పాత వాసనచేత నే నట్టా అప్పు డప్పుడంటూ ఉంటాను. మావాడు మానెయ్యమంటూ ఉంటాడు. ఎప్పుడన్నా నోరుజారి, చెయ్యిజారి, చిన్నయసూరి కంఠం పట్టుకొని, అలాంటి మాటలు మాటాడాలి గాని, మావాడి హయాంలో ఇక యడాగమాలు సాధారణంగా సాగవు. నానార్థాల, సందేహార్థాల, మాట లుండవు, నిఘంటువులు చూస్తేనేగాని అర్థంగాని పదాలుండవు. ఆంధ్రదేశానికి కొత్తవాడు ; పిల్లవాడు ; కనుక చనువయ్యేదాకా కొంత దయతో సాకుకొండి అని తండ్రినిగనుక నేను ఆంధ్రమహా జనులను వేడుకొంటున్నాను.

'ఆనంద' జనకుడు.

## సందేహమునకు పైమూత

తీరని సందేహము గలవాడు, లజ్జితుడు మున్నగు వారికెప్పటికిని సంతసము గలుగనేరదు. ఢిల్లి పాలకుడగు ఔరంగజీబు చక్రవర్తి తన సైన్యముపై సందేహముగొనిన హేతువుచే సకలమును దారబోసికొని సంకటముల పాలగుట తటస్థించినది. దీనిచే ప్రతివారిని నమ్మవలయుననుటగాదు. నిజముగనే కొందఱియందు సందేహము గొనినను, వారియందు తమకు సందేహము గలదని యితరులెరుగకుండ దానికొక పైమూతవేసి యుంచవలెను. తనలోనే యీ సందేహము యొక్క నిజ తత్వము నెరుగవలయును.

# వచ్చేసింది.

వచ్చింది వచ్చేసింది! వచ్చివేసింది! ఏమి? ఏమి? ఏమి? కొంచము తాళండి. "వచ్చినాది" అనునట్టి సంతసమువలన "ఏం వచ్చింది?" అను దానిని "మా ఆనందం" మరచి పోయి నాడు మితిలేని ఆనందము వలన తల లోక తెలియలేదు. ఇదేమి? భూలోకమా? కైలాసమా? ఓహో! భూలోకమే సరే! ఏంవచ్చిది? ఆవునవును. గొంతులోనున్నది ,నోటికందలేదు. ఆ లేదు నోటి కందినది అదే స్వరాజ్యము!!!

"ఎక్కడ? ఎక్కడెక్కడ!" అదే మా ఆనందానికి తెలియ లేదు. కడచిన రెండు నెలల నుండియు రాబోవుచున్నది! రాబోవుచున్నది! పశ్చిమ దిక్కునుండియు రాబోవుచున్నది. "గుడు గుడు గుడు" అని రాజకీయబుడబుక్కల వాండ్రందఱు మేల్కొలుపు పాడుచుండిరే! గత నవంబరు మొదటి తారీఖునుండియే "వచ్చింది" యని ఘోష చెవులు గింగురు మనుచున్నవి. కాని ఆనందం రెప్పపాటు కాలముకూడ విశ్రాంతి లేక, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు బిగబట్టి మిక్కిలి జాగ్రత్తగ కలియబెట్టి వెదకుచున్నాడు. కాని దిగుమతియైన సరకేమిటో ఆనందం తెలుసుకోలేకున్నాడు.

అందుచేత ఆనందానికి విపరీత సందేహమొకటి కలిగినది. దిగుమతియైన సరకు అబద్ధమా? లేక మన నేత్రములు దృష్టి మాంద్యమును గలిగియున్నవా? అని ఎంతో గొప్ప గొప్ప మహానాయకులు, సర్లు, రావ్ బహదూరులు, దివాన్ బహదూరులు, మంత్రులు, ఆనరబులులు, రైటానరబులులు, ఏం. ఎల్. సీలు, ఎం. ఎల్. ఏలు, స్టేటు కౌన్సిలు మెంబరులు వీరు వారననేల! ఎ. బి. సి. డి. ఇ. ఎఫ్. జి. ఎచ్. ఐ, మున్నగు బిరుదాంకితులందఱు ఐక కంఠ్యముగ వచ్చివేసింది" అని ప్రమాణము చేయుటవలన సరకు దిగుమతియైనది సత్యమా, అసత్యమా? కాని యింతటి గొప్పవారు చెప్పినప్పుడు అసత్యముండునా? ఉండదు. ఉండదు. కాని 'ఆనందం' ఇ

ప్పుడేగదా నూతనముగ కంటి వైద్యము చేయించుకొని కంటిజోడుతగిలించికొనినాడు. కన్నొకవేళ తప్పిపోయినను కంటిజోడుతప్పునా? ఎప్పటికిని తప్పదు. అసంభవము! మఱి దీనినెరుగు మార్గమేమి!

"దానమిచ్చిన చీరెను మూరవేసి చూడవద్దు. దొరికినదానిని కాపాడుకొండి" అని యొక ఎం. ఎల్. ఏ. ఉపదేశ వాక్యముల నుడువుచున్నారు. కాని యీ ఉపదేశ పలుకులతో ఆనందానికి యేలాటి సంబంధంలేదు. అయ్యో దానమిచ్చినది చింపిరి పేలికలైనను ఆనందం రెండు చేతులుచాచి వినయ పూర్వకముగ గ్రహింప సిద్ధముగనే ఉన్నాడు. అందుకు సందేహము లేదు, కాని దాత యెక్కడ? వస్త్ర మెక్కడ? ఇదియుండిన తరువాత మూర సంగతి యోచింతము. ఏదీ చీరె!

ఈ సందర్భమున ఆనందానికొక కథ జ్ఞాపకమునకు వచ్చుచుచున్నది. పల్లెవాండ్రు నలుగురొకటిగ చేరి యొకనాటి రాత్రి వీధి నాటకము చూడబోయిరి. దారిలో నొక వినాయక దేవాలయముండినది. దేవాలయమును సమీపించినపుడు కమ్మని సువాసన వీచెను. అందొకడు ఒరే అన్నా! దేముడికి పునుగుపూసియున్నారురో" అనెను "అవురా! తలకు కొంచెం పూసికొనిపోదాం రా" అనెను మరొకడు. అందఱీయాలోచన కొడంబడిరి. మొదట నొకడు లోపలకు వెడలి వినాయకుని తలనుండి తాకి తన తలకు రుద్దుకొనుచు వచ్చెను. క్రమముగ బొడ్డు దగ్గరకురాగా బొడ్డులో వ్రేలిడెను. చాలాకాలమునుండి యక్కడ నివసించి తపమాచరించుచున్న ఒక తేలు "ఓరీ! నా తపమును భంగపరచుటకు వచ్చితివిరా!" అనుచు (లేదు-తలచి) తోకనెత్తి వానివ్రేలిపై నొక వ్రేటు వేసినది. హా హా కారము చేసినాడు వ్రేలికి స్వాంతదారు.

"ఏమిరాసంగతి తమ్ముడా!" అన్నారు బైటనున్నవారు. అపుడు జాగ్రత పడినాడా తేలుకాటు దారుడు. "మనము మాత్రము తేలు కాటు తీసికొని యవస్థ పడుట అవమర్యాద గాదా!" అని తలచి ఒక యుక్తిపన్నెను.

అన్నలారా! నేనేమి చెప్పుదును. వినాయకుని బొడ్డులో పునుగున్నది ఆహా పునుగంటె పునుగా! అది దేవలోక పునుగేరా! ఈజన్మలో చూడబోము" అనెను. ఆమాటలను విన్నదే ఒకడు వేగముగ లోపలికివచ్చి దేవుని బొడ్డులో రెండు వేళ్లను విడిచెను. వృశ్చిక మునీశ్వరుడు రెండు దెబ్బలు తీసెను. అన్నన్నాయన్నాడు తమ్ముడు. వెంటనే మొదటివాని తంత్రము వీడికి గ్రాహ్యమయింది. అయ్యో దీని వాసన యేమని చెప్పు అన్నాడు.

పరుగెత్తినాడు మూడవ వాడు. వాడు మూడు వేళ్లనుంచెను చురుక్కని కాటు తగులుటచే వానికిఙ్గూడ విషయము గ్రాహ్యమయింది. "అరెరే! అన్నన్నా! ఈ వాసన నన్ను స్వర్గలోకమునకు తీసికొని పోవుచున్నదే" అయ్యో నన్ను పట్టుకోండి? అనెను. నాలవవాడు చూచినాడు వ్రేలితో పునుగును తీసి వాసన చూచుట వృథా కాలయాపన అని వానికి తోచినది, అందువలన వాడు ముక్కునే బొడ్డులో సూటిగ నుంచెను. "నిజమే ఈ వాసన ముక్కునే రంధ్రము చేయుచున్నది" అని పడ్చెను.

"స్వరాజ్యం వచ్చివేసినది." అను నట్టి ఘోషము ఈ కథవంటిదేమోఅని ఆనందానికి తీరని సందేహాము గలుగుచున్నది. "ఏమిటోయ్ ఆనందం? ఏమేమో కథలుచెప్పుచున్నావే. ఇంకను విషయమేమిటో చెప్పలేదే" అని మిత్రులు అడుగవచ్చును. క్షమింపవలయును. ముందే తెలియజేసియున్నానుగదా? "స్వరాజ్యం వచ్చిన సంతోషాతిశయమువలన నేమియు నెఱుగకున్నా"నని అదే నాదిగ్భ్రమకు కారణము.

మూలం పట్టుకో భారతభట్టా! అనేమో స్తరుగా ఆనందం ఇపుడు ఆరంభమును పట్టుకొన్నాడు. దీనికి సైమన్ కమిషను నియామకమే ప్రారంభము. దానిని గట్టిగ పట్టుకోండి. ఆవిషయమున బ్రిటిషు ప్రభుత్వము వారొక గొప్ప పొరబాటును గావించినారు. మితవాద అబ్బాయీల నొకరిద్దరిని అందులో వేయుటమరచినారు. దాని ఫలితమేమైనదో తెలిసినదా? పది సంవత్సరములు వేరుపడియుండిన పిదప మితవాదులు కాంగ్రెసు

వాదులతో గూడిరి. అందరు కలిసి సైమను కమిషనును బాయ్‌కాట్ చేసినారు.

దానితో బ్రిటిషు ప్రభుత్వానికి వణకు పుట్టింది. కాంగ్రెసు వాదులేమి చేసినా సర్కారికి విచారం లేదు. ఏలంటే జిల్లాకొక చెరసాల ఇదివరకే యున్నది. 124 ఏ. 143 బి. శాసనాలు గలవు. కాని సప్రూ శాస్త్రిలు సెతల్వాడ్ జిన్నా అనే వీళ్లే కమిషనును బహిష్కరిస్తారంటే ఏమిటి? సామాన్యమా ? ఇదేమిట్రా కష్టం దీనికేమైన పరిహారం వెతకాలేఅని తలచు కొన్నారు సర్కారువారు.

ఈ సమయంలో మఱి రెండు విషయాలు చేరినయి. ఈ సంవత్సరములోగా డొమినియన్ స్వాతంత్ర్య మీయకపోతే 1930 వ సం॥ జనవరి 1 వ తేది సూర్యోదయాది శుభ ఘడియలకు తాను సంపూర్ణ స్వాతంత్ర్యవాది అవుతానని మహాత్మా గాంధి గడువు నిర్ణయించాడు. మహాత్ముని దగ్గిర చెప్పినది చెప్పినప్రకారము చేసితీరేదనే పెద్ద దుర్గుణ మొకటియున్నది. "ఏదో భయ పెట్టి చూస్తాము. పిదప సమయాన్నికనిపెట్టి నడుచుకొందుము" అని ఆయన ఊరకుండడు. ఆయన దుర్గుణము బ్రిటిషు వారికి బాగా ఎరుకే.

దీనితో ఇంగ్లాండులోను ఒక మార్పు గలిగింది. బాల్డువిను ప్రభుత్వము గతించి కార్మిక మంత్రిత్వము తలయెత్తింది. ఇట్టి స్థితిలో రాజ ప్రతినిధి యిర్విన్ ప్రభు ఇంగ్లండుకు హిందూదేశ రాయభారిగ వెళ్లాడు. అక్కడి మంత్రితో కలసి యోచించి గత మాసంలోనే ఆఖరున ఇండియాకు చేరుకొన్నాడు. ఇంతలో ఇండియాలో ఆందోళన కలిగింది మితవాదమణులు మూలకొకరుగ పరుగెత్తారు. ఈనిన పిల్లివలె అక్కడి కిక్కడికి తిరిగారు. ప్రకటనమీద ప్రకటన ప్రకటించారు.

సెతల్వాడ్ తన యింట్లో నొక మీటింగు జరిపాడు. సర్. సి.పి. డిల్లికి పరుగెత్తినాడు. సాప్రూ అక్కడి కిక్కడికి పచారుచేసారు. జిన్నా ఉన్నచోట్లోనించి తంతి మీద తంతి యిస్తూఉండేను. వీరంతా రాజ ప్రతినిధి తీసుకొని వచ్చు సరకును ఆహ్వానించుటకు దేశముపు సిద్ధం చేసారు.

ఇక ఆఖరుకు దిగుమతియైనది సరకు. ఇర్విన్ ప్రభువు దీపావళినాడు తాను తెచ్చిన మూటను విప్పి సరకును కుమ్మరించినాడు. "ఆహా చూడండి" అని అన్ని చోట్లలోను బొబ్బలు పెట్టారు. కొందరు చెంపలు వాయించుకొన్నారు. కొందరు సాష్టాంగపడి దండం పెట్టారు. కాని ఆనందం ఒకడే తదేక దృష్టిగ చూచినాడు. నేత్రచికిత్స పొందినందువల్ల మాటి మాటికి కంటిని తుడుచుకొని చూచాడు. సులోచనాల్ని తల్లక్రిందు చేసి పెట్టుకొనిచూచాడు. ఏమీ కనపడలేదు. "ఏమో యిది పెద్ద మోసంగా ఉన్నదే ?" అని పర్యాలోచించాడు. "సరకు చాల సూక్ష్మమైనది. పుణ్యాత్ముల నేత్రాలకు మట్టుకే కనబడున"ని రాజకీయ ఋషులు ఘుంటకొట్టారు.

రాజ ప్రతినిధిగారి ప్రకటనలో గలవిషయాల్లో రెండు విషయాలు మాత్రమే ఆనందానికి గ్రాహ్యాలైనాయి. అవేమిటంటే :—

(1) 1917 వ సంవత్సరములో భారత దేశమునకు మేమిస్తామని చెప్పినది స్వరాజ్యమే. (అనగా అధినివేశ స్వాతంత్ర్యము.) ఇంతకంటె మరేమీలేదు. ఇప్పుడున్ను స్వరాజ్యం ఇయ్యబోతామనె చెప్పుచున్నాము.

ఇందులో నూతనవిషయమేమీ లేదు. 1917 వ సంవత్సరంలో ఇస్తామని చెప్పిందాన్నే ఇప్పుడును ఇస్తామని చెప్పుతున్నారు. ఇంతే ఇంకను పది సంవత్సరాలు పోయింతరువాత ఇస్తామనే చెప్పవచ్చును. 1999 వ సంవత్సరంలోను ఆ ప్రకారమే చెప్పవచ్చును. తొమ్మిది సంవత్సరాలకు పూర్వము ఆనందం దగ్గిర చేబదులు ఐదు రూపాయలు తీసికొన్న పెద్ద మనిషి ఒకడు ఇటులనే చెప్పుచున్నాడు. ఆనందాన్ని చూచునపుడెల్లా "ఆనందా! నేను లేదనా చెప్పుతాను ? ఇచ్చేస్తాలే" అనే చెప్పుచున్నాడు.

(2) "సైమన్ కమిషను ప్రకటనను నిర్ధారణగ పెట్టుకొనము. అది ప్రకటనకావడంతోడనే భారతదేశ నాయకులను పిలుతుము. వారితోకలసి ఆలోచించి భారత దేశ రాజ్యాంగ విషయములను నిర్ణయించెదము."

మితవాద నాయకులున్ను, కాంగ్రెసు వాదులలో కొందరును

ఎగిరిపడి గర్జించుటయొక్క కారణము మిత్రుల కిప్పుడు స్పష్టమైనదా ? సెతల్వాడ్ సర్. సి.పి. మున్నగు ఉద్యోగవర్గపు పిట్టలు ఆ కాశమున కెగురు చున్నవిగదా ! మీకు గ్రాహ్యమగుచున్నదా దీని రహస్యము, ఉద్యోగపు అదృష్ట చీటి పడదగిన భాగ్యశాలురలో తా మొకరై యుండ గూడ దా యనునట్టి యాశయేగాని మరేమి యుగాదు.

" అదియటులుండనీ ! ఆనందా ! ఆఖరుకు ఏమగును ? " అని మిత్రులు ప్రశ్నింపవచ్చును. మొదట ఆనందం అడిగే రెండు ప్రశ్నలకు మిత్రులు బదులుచెప్పుదురేని వారి ప్రశ్నకు ఆనందం బదులీయగలడు. (1) రౌండు టేబిల్ కాన్ఫరెన్సుకు ఎవరెవరిని ప్రతి నిధులుగ పిలువబోవు చున్నారు ? (2) ఆ మహా సభలో ఆలోచించు విషయమేమిటి ?

రైట్ ఆనరబిల్ సర్ ఆనందుని అభిప్రాయాలు:—

(1) రౌండు టేబిల్ కాన్ఫరెన్సుకు దేశ భక్తులగు వారు దేశ శ్రేయమును గోరువారు ప్రతినిధులుగ బిలువబడుదురేని (2) ఆ మహాసభలో చర్చించబోవు విషయము " స్వరాజ్య మెటులనుండవలెను " అనునది మాత్రమే అయితే తక్కినవన్నియు బాగుగనే యుండ గలదు. దీని క్షేమాత్రము సందేహం లేదు.

పెండ్లి విషయములాగే రాజకీయ విషయాల్లోనూ, ఎప్పుడును విషయాలను తెగగొట్టి మాట్లాడుకొనవలయును. మన నాయకులు పై రెండు విషయములయందును తెగగొట్టి మాట్లాడుకొని పిదప యీ విషయాల్లో దిగిన లేక దూరిన బాగుండును.

ఆనందానికిసంబంధించినంతవరకు ఈ రెండు విషయాలు స్పష్టంగా తెలిసేదాక తనస్తుతులు, అభివందనములు మున్నగువానిని పెట్టలో పెట్టి భద్రముగ తాళము వేసి యుంచబోవు చున్నాడు. " మాయగాదు. నిజముగ స్వరాజ్యమేను " అని తెలిసిపోయిన వెంటనే మిత్రులందఱు జాగ్రతగనుండవలెను. ఆనందుని యభి వందనములు పెద్ద ప్రవాహమై బయలు దేరపోవుచున్నది. ఇర్విన్ ప్రభువు, మగ్డొనాల్డు మంత్రి మొదలుకొని

ప్రపంచమున నొకరుకూడ విడు వక ఆనందుని అభినందనప్రవాహములో మునిగి పోగలరు. ఆ ప్రవాహమునుండి తప్పి దరిజేరుట కొంచెము కష్టమేయగును.

ఆనందం పై యభిప్రాయమును వ్రాసిన పిదప, మహాత్మా గాంధి మొదలుకొని, కాంగ్రెసు నాయకులందఱును, మితవాద నాయకులును, కలిసి యాలోచించి ఒక ప్రకటన గావించి యున్నారు. దాదాపుగా ఈ ప్రకటన ఆనందుని యభిప్రాయము ననుసరించియే యున్నందులకు విచారము బూనినాడు. ఆనందం ప్రతిక్రియేతియనే స్వభావము గలవాడు కనక కాలమొకరీతిగనే యుండుట రుదుగదా?

అని అరవంలో ఆనందం అన్నదానికిది ఆంధ్రానువాదము.

---

# రహస్యముల దాచుట.

ఒక కుటుంబపు రహస్యములను బహిరంగము చేయు బంధువర్గములోనివాడు దుష్టుడే. వాని దుష్ప్రవర్తన వలన ఆ కుటుంబపు సత్కీర్తికి కళంకము సంభవించుటయేగాక, మితిమీరిన ధన వ్యయమును మనోవ్యాకూలమును గలుగుచున్నది. కావున కుటుంబరహస్యములను బహిరంగముచేయుట పాప హేతువని అట్టివారెరుగుదురు గాక!

# స్వాగతమౌతోంది శారదాబిల్లు.



శాసనం శాస్త్రీయ మైందిగాదని లా పాయింట్లెత్తిస్తున్న లాయరు.



గవర్నమెంటు మతిమార్చడానికి హోమాలు చేస్తున్న తపస్వి.



కన్యలకు వయస్సు హెచ్చించి జాతకాలు సృష్టిస్తున్న జోస్యుడు.



శాసనంమీరి జయిలుకు వెళ్తానంటున్న సత్య శీలుడు.



ఫ్రెంచి యానాంలో బిడ్డపెళ్లి జరుపుకో పోతున్న నేర్పరి.



ఇండియాలో ఆడుపుట్టువద్దని దేవుణ్ని వరం వేడుతున్న అత్యాచారుడు.

# శారదయ్యగారి మేరేజి బిల్లు

దేశము అల్లకల్లోలముగా ఉన్నది. హరవిలాస శారదయ్యగారు లెజిస్లేటివు అసెంబ్లీలో ఉపపాదించిన వివాహ వయోనిర్ణయ శాసనము నెగ్గినది. సంప్రదాయాభిమానులు కొంపలు కూలినవన్నీ, కలి పండిన దన్నీ, పాతివ్రత్యము పాడౌతుందనీ, వర్ణ సంకరము కలుగుతుందనీ గగ్గోలు పెట్టుతున్నారు. సంస్కారాభిమానులు ఇకమీదపుట్టే బిడ్డలు ఉక్కుతునకలు లాగా ఉంటారనీ, స్త్రీలకు స్వాతంత్ర్యము, ఆరోగ్యము హెచ్చుతుందనీ, వీటివల్ల దేశానికి మహోపకారం కలుగుతుందనీ గంతులు వేస్తున్నారు. ఆపక్షంలోనూ ఈ పక్షంలోను కొందరు మొనగాళ్లై అక్కరలేని హడావిళ్లు చేస్తున్నారు. వీరువార్ని వారువీర్ని తిట్టుకొంటున్నారు.

అయిదు నెలల్లో శాసనం అమల్లోకి వస్తుందని భయంతో పల్లెటూళ్లలో బహుమంది బ్రాహ్మలు కోమట్లు ముక్కుపచ్చలారని బిడ్డలకు తొట్టె మంచాలలోని బిడ్డలకూ కూడ ఈ అయిదు నెలల్లో పెళ్లిళ్లు జరపడంకోసం సంబంధాలకై తంటాలు పడుతున్నారు. అంతేకాని ఇప్పుడు తమ కూతుళ్లకు పెళ్లిళ్లు చేశేసినంత మాత్రాన శారదాబిల్లు బాధ తీరిందన్న మాటేనా అని ఆలోచించడం లేదు.

ఆడపిల్లలు గలవాళ్లు ఇట్లా అవస్థ పడుతుంటే మొగపిల్లలు గలవాళ్లు మాపిల్లవాడు సమర్తాడదు పొమ్మంటున్నారు. వెంటబడి వేడితే కట్నాల పద్దులు హెచ్చిస్తున్నారు. నాలుగేళ్లు పోతే గడిదేరిన కోడలు వస్తుంది తొందరేం మాకు, పొమ్మంటున్నారు. అంతేకాని ఆడ పిల్లల కందరికీ ఇప్పుడే పెళ్లిళ్లయితే తమకు నాలుగేండ్లయింతర్వాత గడిదేరిన కోడళ్లు దొరకడం కష్టమౌతుందేమో అని చూసుకోవడంలేదు.

ఎందుకు ఆందోళన? పద్నాలుగేళ్లు వచ్చింతర్వాతనే మాపిల్లలకు పెళ్లిళ్లు చేస్తాము. ఈ రెండు

మూడు నెలల్లోనూ, అత్రపు పెళ్లి ళ్లన్నీ అయిపోతయి. పద్నాలు గేళ్లదాకా పిల్లల్ని అట్టె పెట్టే వాళ్లు చాలా తక్కువగాఉంటారు. పథ్నాలుగేళ్లు దాటిన పిల్లనే పెళ్లి చేసుకోవలె ననుకొని ఆగి ఉండే వరుళ్లు చాలామంది ఉంటారు. ఇక నాలుగేళ్లు పోయినతర్వాత పెళ్లి కావలసిన ఆడ పిల్లలుతక్కువ, మొగ పిల్లలు ఎక్కువ, అవుతారు గదా. ఇప్పుడుకట్నాలు కుమ్మరించ లేము. సులభంగా మంచి మంచి సంబంధాలు అప్పుడు చూసుకో వచ్చును. రజస్వల అయిన కన్యకు పెళ్లి చేస్తే పాపం వస్తుందని భయపడవలసిన పనిలేదు. అట్టా వచ్చేటట్టయితే శాస్త్ర ప్రకారం యెనిమిదో యేట పెళ్లి చేసినా. తొలి సమర్తాడడంతోనే గర్భా ధానం చెయ్యక పోయినప్పుడు కూడా వస్తుంది. నిజంగా శాస్త్ర ప్రకారం చెయ్యవలసిన కర్మలెన్ని చెయ్యకుండా మానివేయడంలేదు గనుక; ఇంతకూ పుణ్య పాపాల నెరి గాతగవులన్నీని? పనుపడ్డ ఆచారం మారిపోతుందన్న భయంచేతగాని; అని కొందరు నిర్భయంగా నిల్చి ఉన్నారు. కాని వీరు పల్లెటూ ళ్లలో బంధువులు కొందరైనా తమర్ని బహిష్కరించడం, బంతిని అ న్నంపెట్టక పోవడం తటస్థిస్తుందని ఆలోచించుకోవడం లేదు.

ఇంతకు పూర్వమే రజస్వలా వివాహాలేకాక వర్ణాంతర వివా హాలు కూడా (ఎందుచేతనైతేనేం) అభిమానించి బ్రహ్మ సమాజం లోనో ఆర్యసమాజంలోనో చేరో చేరకుండానో కోరిక తీర్చుకొని అందరిలో బాగా అతుకోక అవస్థపడుతున్న బ్రాహ్మణ కుటుం బాలవారు కొందరు ఇక నాలు గేళ్లు పోయింతర్వాత జరిగేవన్ని ప్రౌఢా వివాహాలే గదా! పధ్నా లుగేళ్లు వచ్చి చదువునేర్చుకొన్న ఆడ పిల్లలు—కాదు; ఆడ పడు చులు—కొందరైనా తల్లిదండ్రుల మాట వినక మనకుమల్లే వర్ణాం తర వివాహాలు జరుపుకోక పోతారా! అమ్మయ్యా అప్ప ట్నుంచైనా మనకు హాయికలుగు తుంది గదా నలుగురితో పాటు మెలగ గలుగుతాంగదా అని ఆనందిస్తున్నారు.

* * *

వేల తరబడి యేళ్లనుండి వస్తున్న వర్ణధర్మాలు వల్లకాట్లో పొయ్యేకాలం వచ్చిందర్రో అని కొందరు మొర్ర పెట్టుతున్నారు.

ఇంత కాలానికి ఇప్పటికి ఈ వర్ణభేదాలు సమసి చదునై పోవడం సంభవిస్తోంది. మనుష్యులందరూ ఒక్క కంచాన ఆరగించే మంచికాలం వస్తోందని కొందరు కొండెక్కుతున్నారు.

పిల్లా మేకాలేనివాళ్లు కొందరు ఈగల్లంతంతా చూస్తూ మాత రా లెట్లాగో పాతమర్యాదలతో గడుపు కొంటాం ఏది యెట్లా పోతే మాకేం అనుకొంటున్నారు.

పిల్లా మేకాలేకపోయినా ఇల్లూ వాకిలీలేదా, చుట్టం పక్కంలేదా, సాటి వారితో సంబంధంలేదా, ఈతరం గడిస్తే ఇక భూమిమీద పుటకే లేకపోతుందా! మళ్లీ జన్మమెత్తి మీరిప్పుడు అసహ్యించుకొన్న వాటినే ఆచరించ వలసివస్తుందేమో! నలుగురుతోపాటు నారాయణా అన్నారు. మంచో చెడ్డో అందరితోపాటు మీరూ అనుభవించాలె అంటున్నారు. వీర్ని మఱికొందఱు.

మహారుద్ర జపాలు, అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణలు జరపాలె బ్రాహ్మణ్యం నిలపాలె నంటున్నారు. కొందఱు అద్వైత బ్రాహ్మలు.

మంత్రాలకు చింత కాయలు రాల్తయ్యా చూదాం, జపాలు చేసి బ్రాహ్మలు శక్తులు చూపిస్తే మేము మాపార్టీని డెమాలిష్ చేశేస్తాం అంటున్నారు. కొందఱు నాన్ బ్రామినులు.

సంప్రదాయప్రియు లను కొంటున్నట్టు ఇంతతో భూలోకం చెడిపోదు. భగవంతుడు చెయ్యి విడిచి పాపపిశాచానికి లోక పరిపాలనం ఒప్పగించనూ ఒప్పగించడు. కాల క్రమాన జరగవలసిన మార్పులు భగవంతుడే జరుపుతున్నాడు. అందుకు మనుష్యుడు నిమిత్తమాత్రం. మామూలుపద్ధతికి మార్పు వచ్చేటప్పటికి ఎచ్చేట్టుగా కనిపిస్తోంది కాని ఇప్పుడు కొత్తగా వచ్చిన ధర్మవిప్లవమేమీ లేదు. అట్లావచ్చిందంటే అది ఇదివర కెప్పుడో వచ్చిం దనుకోవాలె. బ్రాహ్మలు ఇంగ్లీషులు చదవడ మేమిటి? ఉద్యోగాలు చెయ్యడమేమిటి? వేద శాస్త్రాలు మానడ మేమిటి? ఇంతకూ మొగ పిల్లలకు సరిగా యుక్త వయస్సులో ఉపనయనం చేయడం జరుగుతోందా? బ్రహ్మచర్యం జరుగుతోందా! అగ్నిహోత్రాలు ఉంటున్నయ్యా

ఇలాంటి వాటినిగూర్చి ఏమీ ఆం దోళనలేదేమీ? అలవాటై పో యిందనా? నాలుగేళ్లుపోతే ఇదీ అలాగే అవుతుంది. ధర్మవిప్లవ మని కేకలు వెయ్యడమెందుకు? అట్టాధర్మ విప్లవమే జరిగే టట్టయి తే మనమేనా సరిపరచ గలిగేది. అది భగవంతుడిపని. ధర్మగ్లాని భ గవంతుడు సహించడు. మనకెం దుకీ గందరగోళము?

సంస్కార ప్రియులను కొంటు న్నట్టు.—ఇంతతో ఇండియా అం తా స్వర్గఖండమైపోదు. స్త్రీలకు విద్య, ఆరోగ్యము, మంచి సంతా నము, అవసరమేగాని అవన్ని యీ శాసనంవల్ల సాగవు. ఇప్పుడు చెప్పుతూ ఉండేమాదిరి ఇంగ్లీషు విద్యవల్ల ఆరోగ్యం అధ్వాన్నమై పోతుందిగాని బాగుపడదు. పల్లె టూళ్లలో ఇప్పుడు అమ్మాయిల కు ఆరేళ్లుదాటిన వనగానే అమ్మ లక్కలూ, పనీపాటూలేని యిరు గుపొరుగురచ్చ పెద్దలు, పిల్లకు పెళ్లెప్పుడు? అంటూ ఇంకా రోత రోతగా పెళ్లిళ్ల గర్భాధానాల ముచ్చట్లు ఆడుతూ ఉంటారు. ఆ. డపిల్లలకి పల్లెటూళ్లలో చెప్పే విద్య పెళ్లిపాటలూ వరసపాటలు దంపతుల సరాగాల పాటలూనూ. ఇలాంటి పిల్లల్ని పధ్నాల్గేళ్లదాకా పెళ్లి చెయ్యకుండా అత్తవారింటికి పంపకుండా అట్టెపెట్టితే దానివల్ల కొంత అనర్థమే వుంటుందని వొ ప్పుకోక తప్పదు. ఈ శాసనం వల్ల మంచి కలగవలె నంటే ముందు ప్రతి ఊరా మంచి మంచి బాలికా పాఠశాలలు నెల కొల్పవలెను. అందులో స్త్రీల కు అర్హమైనదీ అవసర మైనదీ గృహ కృత్యములను శిశుపోషణ నూ, ఆరోగ్యమునూ, శుచినీ, స ద్వర్తనమునూ, లోకతంత్రమునూ ఎరిగించేదీ అయినచదువు పదు నాల్గేళ్లదాక నిర్బంధముగా చదవవలసినట్లు కట్టుబా ట్లు చేయువలెను. అది జరిగిన తర్వాత శాసనం ఏర్పడితే మంచి ఫలితం ఉంటుంది. అట్టి దేదీ జర గకుండా బుడబుడలాడి శాసనం పాసుచేయ నియ్యడంవల్ల అనర్థం కలిగినా కలగవచ్చును. ఈశాసనం ఇంకా ఎన్నోమార్పులకు ద్వారం. స్త్రీలకు ఇప్పటి దుస్థితికంటె మం చి స్థితి గృహనిర్వాహములోను విద్యలోనూ ఉండదగినదే కాని హద్దూ పద్దూ లేకుండా హడావిడి

గా స్వాతంత్ర్యము ఇవ్వడం అంత మంచిదిగాదు. అది అనుభవము మీద జాగ్రత్తగా జరపవలసినది గాని ఆత్రపడవలసినదిగాదు. ఈ శాసనము ప్యాసు కావడంవల్ల పాతివ్రత్యము చెడిపోతుందని గోల పెట్టే సంప్రదాయ ప్రియులగోల సరియయినది కాదని రుజూచేయ వలసిన భారము సంస్కారాభిమానులమీద ఉన్నది. శాసనం ప్యాసుకావడానికి పడ్డ పరిశ్రమకంటె పదిరెట్లు హెచ్చుపరిశ్రమ చేసి వారు స్త్రీవిద్యను పెంపొందించ వలసి ఉన్నారు. దేశములో కోడంట్రికపు గోల తగ్గేటట్టు, పురుషుల దుర్వర్తనములు తొలగేటట్టు గృహ నిర్వాహములో పురుషుడు యజమానుడయినట్టు స్త్రీ కూడా నిజముగా యజమానురాలుగా ఉండ గలిగేటట్టు చేయవలసి ఉన్నారు. ఇవన్నీ జరిగినప్పుడే శాసనము సఫలమవుతుంది.

కాల ప్రవాహము ఏవిధముగా ప్రవహిస్తున్నదో గుర్తించక, దానికి అడ్డకట్టలు కట్టేటందుకు యత్నించడం వ్యర్థం. అది వృథా యాసం అవుతుంది. సంస్కారము జరగక మానదు. సంప్రదాయాభిమానులు ఇది యెరిగి మెలగక పోతే పశ్చాత్తాప పడవలసిన వారౌతారు.

దూకుదూకు మంటూ నుయ్యా గొయ్యా చూడకుండా ముందుకుదూకే అత్యాత్రపు సంస్కారాభిమానుల ఆగడములు సాగకుండా సంప్రదాయాభిమానులు అడ్డుపడడంవల్ల సంస్కారములు కొంత కట్టు దిట్టములతో ముందు వెనుకల సమాలోచనలతో చక్కగా జాగ్రత్తగా సాగడమనే ప్రయోజనం ఉంటుందన్న విషయమును సంసారాభిమానులుకూడా యెరిగి మెలగవలెను. సంప్రదాయాన్ని సంపూర్ణంగా తెగదెంపితే రిఫార్మర్లు నిలవనీడలేనివారౌతారు.

ఈశ్వరుడు ఈప్రపంచ నాటకమును సంతోషాంతముగా చక్కపరచి సాగించ దలచుకొన్నాడు గాని దుఃఖాంతముగా తుంచివేయ దలచుకోలేదు.

అంటున్నాడు,

సంజయుడు.



# వర్తమానములు

## నెల్లూరి సభ

ఈమధ్య నెల్లూరిలో బ్రాహ్మణేతర మహాసభ జరిగింది. బ్రాహ్మలని ఆ పార్టీలో చేర్చుకోవడమా మానడమా అనే విషయంలో వాద ప్రతివాదాలు జరిగినయి. చేర్చుకో వల్లగాదని తీర్మానమైంది.

వల్లగాదన్నారుగాని తమ పార్టీ పేరులో బ్రాహ్మణస్పర్శ తప్పించుకోలేక పోయినారు వారు. నా౯బ్రామి౯, బ్రాహ్మణేతర, అర బ్రాహ్మణ,—ఈలాగా ఆపార్టీ పేర్లలోనే బ్రాహ్మ లధిష్ఠించి ఉన్నారు గదా! దీన్నికూడా తొలగించుకోవద్దూ? అంటున్నారు కొందరు.

అంటే ఇంకా ఇప్పటి బ్రాహ్మలు సిసలైనబ్రాహ్మలు గారని అనవచ్చును వారిని తెగడవచ్చునుగాని, బ్రాహ్మణ ధర్మాన్నే గర్హించడం బాగుండలేదని కొందరంటున్నారు.

బ్రాహ్మణ ధర్మాలని ఏవి ఉన్నయ్యో అన్ని జాతులవారూ వాటిని అవలంబించి అందరూ జంఝాలు వేసుకొని బ్రాహ్మలు కావాలని ప్రయత్నిస్తే బాగుంటుందిగాని పవిత్రమైన బ్రాహ్మణత్వాన్నే గర్హించడమా! అంటున్నారు ఇంకా కొందరు.

రాజులు, కోమట్లు, కాపులు, కమ్మలు, రెడ్లు, చాకళ్లు, మంగళ్లు, మాలలు అందరూ ఓకై బ్రాహ్మల్ని మాత్రం గర్హిస్తే అది

వాళ్లకు, గర్హించడం గాక గౌరవించడమే అవుతుంది. అంటూ సొంటూ లేకుండా బ్రాహ్మలం ప్రత్యేక జాతిగానే ఉన్నామని వాళ్లు గొప్ప చెప్పుకొంటారు. నిజంగా మనపక్షం జస్టీస్ పక్షం అనిపించుకోవాలంటే మనం మధ్యఉండి అటు బ్రాహ్మల్నీ, ఇటు మాలల్నీ రెండుచేతులలో ఈడ్చుకు మనలో కలుపుకోవాలి. అంతా ఒకటికావాలి. అంతేగాని బ్రాహ్మల్ని దూరంగా ఉంచడం మంచిదిగాదు. వాళ్లు ఎట్లాగూ తెలివిగలవాళ్లు. మనం అవమానించడానికి చేసిన పనిని అనుకూల పద్ధతికి తిప్పుకోగలరు. తప్పించుకోగలరు అంటున్నారు కొందరు.

*   *   *   *

# కీర్తన.

ఏమియుం దెలియదే తండ్రీ! నాకెందు
కీజన్మ మిచ్చితివి తండ్రీ!

నేననగ నేమిటో, నీవనగ నేమిటో
నేనందు, నన్నెఱుగ, నిన్నెఱుగ నేమెఱుగ [నేమి]

శాంతిలేదాయె సుజ్ఞానంబులేదాయె
సంతోషమేలేక, సంకటంపడుటాయె [నేమి]

గ్రుడ్డి యెద్దదిచేన, బడ్డట్టునేనిట్టు
కొట్టుకొనుచున్నాను, గట్టుకానగలేను [ఏమి]

మలినఘటమిది దీన, వెలుగదో నీవెలుగు
మలపి మలపకదీని, మలినంబు తొలగించు [ఏమి]

# గజశ్రద్ధ

యూరపుయుద్ధం రాకముందు తెల్లదొరల ద్వేషాలు మనకు తెలిసేవిగావు. ఇంగ్లీషు దొరలూ, జర్మనీ దొరలూ, ఫ్రెంచి దొరలూ, ఇటలీ దొరలూ అందరూ మనకు ఒకటిగానే నెత్తిమీది దేవతలుగానే కనపడేవారు. యుద్ధం వచ్చేటప్పటికి, జర్మనీ మిషనరీలని పట్టుపట్టుమని బంధించేటప్పటికి వారిలోలో అంతస్తత్వాలు వెల్లడయినవి.

అట్లాగే ఇప్పుడు ఇర్విన్ ప్రభువుగారు ఇంగ్లండుకు వెళ్లి వచ్చింతర్వాత ఇంగ్లీషు దొరలు, వారి పార్టీలలో ఉండే భేదాలు వారికి మనమీద ఉండే వైమనస్యాలు సౌమనస్యాలు కొంత కొంత మనకు తెలిసి వస్తోన్నయి.

అబ్బా! రీడింగు ప్రభువుగారు మన దేశంలో ఉన్నప్పుడు శ్రీరంగ నీతులెన్నీ చెప్పారు! ఇండియాకు స్వారాజ్యామృత వర్షం కురిపించాలని తపస్సు చేస్తున్నట్టు, హిందూ మహమ్మదీయ ద్వేషం తన తపస్సుకు భంగం చేస్తున్నట్టు ఆదుర్దామాటలు. మహామాట్టాడారు. ఇప్పుడువారి స్వరం ఎట్టామారిందో వింటున్నాంగదా! నోరు అప్పాల పండేకాని చేయి మాత్రం విషముష్టిపండు, నోటిమాటలెన్నైనా చెప్పవచ్చు చెయ్యవలశి వచ్చేటప్పటికి చెయి వెనక్కు లాగుతుంది.

అబ్బా! అబ్బ; ఎండల్లోవడల్లో దెబ్బలు తింటూ, సైమన్ గారు వారి అనుచరులూ మనదేశానికివచ్చి మన్ని ఉద్ధరించడంకోసం ఎంత అవస్థపడ్డారు! చిరునవ్వులు నవ్వుతూ, కోపమనే మాటెరక్కు-ం

డా మనవాళ్లెంత పెడముఖాలు వెడుతున్నా వెడలిపొమ్మంటున్నా ఎన్ని మంచిమాటలాడారు! ఇప్పుడేమంటున్నారో వింటున్నాంగా!

ఇప్పుడేం కొంపమునిగింది వారిట్లా బయటపడడానికి ఏమీలేదు! ఇర్విన్ ప్రభువుగారు సీమనుంచి తీసుకువచ్చిన మూట విప్పడం.

మూటా మాటా?

మాటే! అదీ కొల్లుమాటకాదు. పదేళ్లకింద పాడినపాటే. అయితే యిది రెండోపాట! ఏలం పాటలుపాడేటప్పుడు ఒకసారి— రెండు సార్లు- మూడుసార్లు అని ముమ్మారు పాడిగదా వ్యవహారంపరిష్కరించడం! ఆవిధంగా పదేళ్ల కిందట మొదటిపాటయింది. ఇప్పుడు రెండోపాటవుతోంది. ఈపాట నిలిస్తే ఇక పదేళ్లకి మూడోపాటవస్తుందేమో వ్యవహారం సెటిలవుతుందేమో డొమీనియన్ స్టేటసు ఇండియాకు వచ్చిపోతుందేమో అని కొందరు దొరలు రెండో పాటలోనే అడ్డసవాళ్లు వేస్తున్నారు—పడగొడుతున్నారు.

ఇంగ్లండులో అప్పుడే ఇచ్చేస్తున్నాం ఇచ్చేస్తున్నాం ఇండియాకు స్వారాజ్యం అని కొందరు.

ఇండియాలో అప్పుడే వచ్చేస్తోంది వచ్చేస్తోంది స్వారాజ్యం అని కొందరు మురుస్తున్నారు.

ఏమిటి వచ్చేస్తున్నది! నెత్తికి చేతులా? ఓపక్క మొనగాళ్ల నందర్నీ జైళ్లలో నొక్కేస్తోంటేను!

ఫరవాలేదు ఇకటలాయించి తప్పించుకోవడానికి సాధ్యంగాదు. గంధి కంఠం పట్టుకున్నాడు గవర్నమెంటును. మీ మాటలో నిజమే ఉంటే అదేదో తేల్చమంటున్నాడు.

అన్ని పార్టీలవార్ని ఒకబరి తొక్కిస్తున్నాడు!

ఇదుగో డిసంబరు ముప్పై ఒకటో తేదీ వస్తోంది ఈలోగా ఏదో తేల్చాలంటున్నాడు.

గంధి జండా మళ్లీ రేగుతుందేమో!

సైమన్ కమీషన్ వారి సిఫారసులేమో అవింకా తేలాలి శున్నయిగా.

మొఖం చూడగానే తెలుస్తోంది మీగాళ్లవావు! తేలేదేమిటో తెలియడంలేదా?

పూర్వం ఒకప్పుడు రాజుగారి కోట గుమ్మంలో ఉండే ఏను గోటి ఏనుగు నెరగని యితర దేశానికి వెళ్లింది. దాన్ని చూచి ఆ దేశం వారాశ్చర్యపడ్డారు. దాని కడుపుచూచి "ఇంతకడుపు ఏ జంతువు కైనా ఉంటుందా ఎంత పెద్దది! ఇది చూడిది కాబోల్ను. ఈ నమోపులై ఉన్నట్టుంది" అని. దానికి తగినట్టుగా అది వాళ్లు చూస్తుం డగా తోకెత్తి తొండమెత్తి కుండెడు నీరుడు కుమ్మరించింది. తోకకింది దొండి ముడుచుకొంటూ విడుచుకొంటూ అట్టె తెరచింది!

ఎరగని జనమంతా ఈనుతోంది ఈనుతోంది అదెంత పెద్ద దూడపుట్టుతుందో అనుకొని ఆత్రంతో చూడసాగారు!

ఏనుగు ఆద్వారం అట్టా తెరచి తెరచి దుర్వాసనతో తట్టెడు లద్దె దభేలుమని జారవిడిచింది!

గజశ్రద్ధు సంగతి యెరగమని అందరూ కంగారు పడ్డారు.

సైమన్ కమీషన్ కార్యం గజశ్రద్ధవుతుందేమోనని తత్త్వజ్ఞు లు తలుస్తున్నారు! నిజం నిలకడమీద తెలుస్తుంది.

శ్రీధనం అండు కంపెని, తపాలాపెట్టె 119, మదరాసు.

# పుత్ర సంతాన నెనూ.




స్త్రీలయొక్క గర్భకోశమందు ఒక విధమైన పురుగులు చేరి అప్పుడప్పుడు కోశమునకు చేరునట్టి యింద్రియమును హరించి వేయుటచేతను జీవాణువు గర్భమందు చేరక పోవుటచేతను స్త్రీలు గర్భముదాల్చుటలేదు విపరీతపు సంపర్కముచేతను అటులను సంభవించగలదు గర్భకోశ ద్వారమున మాంసము వృద్ధియగుటచేతను అచట రక్తము చేరియుండుటచేతను గర్భము దాల్చరు

యింకను అనేక కారణములచేత గర్భము దాల్చక పోవచ్చును కావున యీ నూనెను ఉదయం సాయంకాలములలో రెండు పూటలయందును ఒక టీ స్పూన్ వంతున పుచ్చుకోవలయును. ఇటుల 15 దినములు భుజించిన సర్వ విధములగు గర్భాశయ రోగములను నివర్తించి కోశమును శుభ్రపరచి గర్భమును దాల్చునటుల చేయును కొందఱు స్త్రీలకు గర్భముకలిగి 3, 4 నెలలుండి తర్వాత గర్భస్రావముకూడ సంభవించుటకలదు దీనిని సేవించినచో ఇటువంటి దోషములుకూడ నివర్తించి ఆయుష్మంతులగు పిల్లల నీనుదురు

ధర బుడ్డి 1 కి. రూ 1-12-0

# 1-15-0 టేబిల్ టైంపీసు 1-15-0

పైకనుపరచిన ధరకు సరియైనకాలమును చూపునట్టియొక టేబిల్ టైంపీసు దొరుకుతుందని మీరెకలలోనైనను తలచియుందురా ? పటమందు చూపబడియుండు టైంపీసు శుభ్రమైన నిక్కల్ వెండిచే చేయబడినది



దీనిని ఆఫీసుబల్లమీద నుంచుకొనిన మిగుల అందముగా నుండును ఎన్నిసంవత్సరములయినను రిపేరి చేయువారి దగ్గరకు పోవలసిన పనియుండదు మిక్కిలి పదిలముగా పాక్కుచేసిపంపబడును తపాలకర్చులు 0-6-0

వెల రూ 1-15-0 ఒకడజన్ టైంపీసులు 20-0-0

ఆనందవాహిని ఆఫీసు

244 టంకశాలవీధి, మదరాసు.

దేశమందంతట ప్రఖ్యాతిగాంచినదియు కొక్కోకాచార్యుని మతాను
సారముగా తయారుచేయబడినదియునగు

# చింతామణి లేహ్యము.

అయస్కాంత సింధూరమున్ను

స్నేహితులారా! ఈ ప్రఖ్యాతిగాంచిన ఔషధమున 196 విధములగు అవుషధ ద్రవ్యములున్ను విత్తనములున్ను యూనాని ఔషధ ద్రవ్యములగు సాలమిస్రి, అంబరు, చారపప్పు, పిస్తా, బాదం, అక్రూట్, జల్ కూజామున్నగు పప్పులున్ను మలబారు దేశపు మూలికల సంజీవివంటి సత్త్వములున్ను చేర్చి మిక్కిలి శ్రద్ధతో చేయబడినది. మరియు ఆవునెయ్యి, ఆవుపాలు, ప్రశస్తమైన తేనె మున్నగువాటిని చేర్చి పాకవిధినతిక్రమించక చేయించియున్నాము. తినుటకు హల్వావలె యింపుగానుండును. మందు సేవించునప్పుడెట్టి యాహారనియమమున్ను లేదు. శీఘ్ర స్ఖలనము, ముసలితనము, బలహీనత, జ్ఞాపకశక్తి లేకుండుట, భయము, అధైర్యము ఇంకను మేహ సంబంధమైన గుల్మము, ఉదరశూల, ఆంత్రవృద్ధి, వరిబీజము, పక్షవాతము చచ్చువాతము, మున్నగునవి ఝంఝామారుతమును చూచిన మేఘములవలె పలాయనమగును. మరియు శరీరపుష్టినిచ్చి ఓజస్సు ముఖవర్చస్సులనిచ్చి సుఖమును కలుగజేయును. హిందూదేశము, బర్మా, సిలోను, సంయుక్తరాష్ట్రము, జావా, మోరిస్, నెటాల్ మున్నగు దేశవాసులీ లేహ్యమునకు సదృశమైనది మరియొకటిలేదని యోగ్యతా పత్రములనంపియున్నారు. ఒక మండలమునకు సరిపోవు లేహ్యమును సింధూరమున్ను చేరి సెట్టు 1 కి రూ 5-0-0

# వెంట్రుక లూడచేయు చూర్ణము.

ఈ చూర్ణములో కొంచెము తీసి నీటితో కలిపి రంగిలించి రోమములుండుచోటికి పట్టించి 5 నిమిషములకు పిదప చిక్కని కాగితపు ముక్కతోగాని, తాటియాకుతోగాని ఊర్చితీసినచో మందు పట్టించిన స్థలమునందలి రోమములు అన్నియు సులభముగా నూడిపోవును. మంటలు మాడిపోవుట మున్నగు ఉపద్రవములుండవు.

బుడ్డి 1 కి 0-7-0

# వీర సింహా లేపము.

ప్రధానేంద్రియము సడలిపోయి పటుత్వములేక, బలహీనముగానున్ననుకుంచించియుండినను, సంపర్కమందిచ్ఛ లేకుండినను గాని మాయొక్క లేపరాజమును ఉపయోగించినచో విద్యుచ్ఛక్తివలె వ్యాపించి ఆశ్చర్యమైన గుణమునిచ్చు ననుటయందిసుమంతైన సందేహము లేదు. ఇది పైపూతమందు బుడ్డి 1 కి 1-0-0

శ్రీరస్తు

# ఆనందవాహిని

ఉత్తమజ్ఞానంబు నొదవించుకొనగలము
చిత్త మీశ్వరునందు చెలగించుకొనగలము
సౌందర్యసంపదలు సాధించుకొనగలము
ఇందె యానందవాహిని మునకలిడి మనము.

| | | |
|---|---|---|
| సంపుటము ౧ | 1930 జనవరి నెల 1వ తేదీ.<br>శుక్లనామ సంవత్సర పుష్యమాసము. | సంచిక ౧ |


## స్వవిషయము

### పత్రికారంభము.

ఆనందము, జ్ఞానము, సత్యము పొందవలెననే ఆశతో జీవలోక మంతా ముందుకుముందుకు అడుగులు వేస్తున్నది. జీవసృష్టిలో ఉత్తమ సృష్టి అయిన నరజాతికి యీ తృష్ణ అనాదికాలమునుండి అత్యధికము గా ఉన్నది. సత్యజ్ఞానానందముల పరమావధియే ఈశ్వరుడనీ, ఈశ్వరునిపొందడమే ఈతృష్ణ తీరడమనీ, బహుకాలమునకు ముందే మహా పురుషులు గుర్తించినారు. ఈశ్వరస్థానమును కనుక్కోవడముకు అనేకులు అనేకమార్గములు తొక్కినారు, తొక్కుతున్నారు. అనేకులు అనేకవిశేషములు కనిపెట్టినారు, కనిపెట్టుతున్నారు. అనేకవిధముల జ్ఞానములను అందినారు, అందుతున్నారు. అనేకానందములను పొందినారు, పొందుతున్నారు. అనేకులు అనేకవిధములుగా చేస్తున్న యీ ప్రయత్నముల సంఘర్షణమువల్ల ఆనందముతోపాటు కష్టము, జ్ఞానముతోపాటు అజ్ఞానము, సత్యముతోపాటు అసత్యము, కూడా చెలరేగుతున్నవి.

నిర్మలమైన ఆనందముగాని, నిర్మలమైన జ్ఞానముగాని, నిర్మలమైన సత్యముగాని యీ లోకములో దొరకనే దొరకవేమో అని అధైర్యపడ దగినంత అలజడి వీటివల్ల ఏర్పడి ఉన్నది. ఈ అలజడిలో ఈమధనములో, అమృతమూ పుట్టుతున్నది. హాలాహలమూ పుట్టుతున్నది. మంచీ ఉన్నది, చెడుగూ ఉన్నది. ప్రతిమానవుడు ఈ ద్వంద్వ యుద్ధములో నలిగిపోతున్నాడు. తెప్పరించుకోవలెనే కోరికతోనే కొట్టుకాడుతున్నాడు, కాని వెన్ను చూడలేనికన్ను, కన్ను చూడగలిగినంతదూరంలో ఉన్నవానిమాటనైనా వినలేని చెవి, మరునిమిషంలో రానున్నదానిని గుర్తించలేని మనస్సు, వీటితో మానవమాత్రుడేమి శాంతిని పొందగలడు ? ఒకవిధముగా ప్రత్యేకముగా చూస్తే అధమగతిలోనే ఉన్నట్టుతోచునుగాని మానవసృష్టి సమష్టిమీద చూడగా సర్వేశ్వరుని సత్యజ్ఞానానంద స్వరూపములకు చాల చాల చేరువవుతున్నట్టుగాకూడా కానవస్తున్నది.

ఫిజిక్సు, కెమిస్ట్రీ, గణితము, రసవాదము, సంగీతము, సాహిత్యము, మొదలయిన విద్యలలో ఇప్పుడు కలుగుతున్న అభివృద్ధి అమితము. ప్రపంచపు మొత్తముమీద ఈ అభివృద్ధి కలిసి కట్టుగా సాగుతున్నది. అమెరికాలో నేడొకమహాపురుషుడు ఒక క్రొత్తవిషయమును కనిపెట్టితే అది ఆనాడే ప్రపంచమంతా తెలుస్తున్నది. దాని విలువ గుర్తించి దానికి పైపైవిషయములను కనుక్కోనేటందు వెంటనే అనేక దేశములలో అనేకులు ప్రతిభావంతులు ప్రయత్నించగలుగుతున్నారు. ఈ విధముగా దినదినమూ, సత్యజ్ఞానానందముల సంపాదన మనుష్య లోకములో అమితముగా సాగుతున్నది. మఱిన్ని అది సర్వప్రపంచముకూ క్రమక్రమముగా సమముగా పంపకమౌతున్నది. పండిన దేశము పండము ఎండినదేశము ఎండము, ఉన్నతజాతి ఉట్టికెక్కడము, అధమజాతి అడగారడము, ఉన్నవాడు తినడము, లేనివాడు పస్తుండడము, అనేవిభిన్నదశలు పరస్పరము ప్రతికూలముగా ఉండేవీ దూరదూరములైనవీ అయినప్పటికీ క్రమక్రమముగా దగ్గిరదగ్గిరకు వస్తున్నవి. మనుష్యజాతి అంతా ఒక్కటే బంతిని సత్యజ్ఞానానందములను చవి

చూడగల్గుతున్నది. భేదములు అంతరించిపోతున్నవి. దీని పరమావధి ఎంతలో ఉన్నదో? ఏ విధముగా పొందవలసి ఉన్నదో!

కాలము మారి పోవడమునకు రాజు కారణ మని పూర్వకాలపు వారన్నారు. రాజబలమునుబట్టి పూర్వకాలమున అట్టివాడుక కలిగెను. కాని యిప్పుడు రాజుకూడా సంఘమునకు లోబడవలసినవాడౌతున్నాడు. సంఘము ద్వేషించితే రాజు రాచరికము ఊడిపోతున్నది. అందు చేతనే "సంఘేశక్తిఃకలౌయుగే" అన్నమాటపుట్టింది. పదిమంది అంగీకరించినదే ధర్మమై చెల్లుబడి అవుతున్నది. కొన్ని దేశములలో రాజులు పాలకులుగా ఉన్నా సంఘమే పార్లమెంటు మొదలయిన పేళ్లతో పాలిస్తున్నది. రాజుపదము గౌరవమునకేగాని అధికారములకు గాదు. ఇప్పుడు ప్రపంచమంతనూ ప్రజాసంఘము బలమే పరిపాలిస్తున్నదని చెప్పవచ్చును.

ప్రజాబలమును గుర్తించి సంఘశక్తిని సంధానించి కార్యనిర్వాహమున పురికొల్పడమునకుగాను సంఘోద్యోగి వర్గమన్నట్టు ప్రపంచమంతటా యిప్పుడు పత్రికలు పనిచేస్తున్నవి. ప్రపంచ వ్యవహారతంత్రమంతా ఇప్పుడు పత్రికలమూలమున జరుగుతున్నది. జ్ఞానావృత్తమంతా పత్రికలమూలమున ప్రవహిస్తున్నది. వర్తమానకాలమున పత్రికాప్రచారము నిలిపితే ప్రపంచ వ్యవహారము సాగడం కష్టమౌతుంది. ఒక్కొక్క దేశములోను ఒక్కొక్క భాషలోను అనేక పత్రికలు దినదినము ప్రకటితమౌతున్నవి. జ్ఞానమును విరజల్లుతున్నవి.

అట్టివి తెలుగుదేశములోకూడా అనేకపత్రిక లున్నవి. వానివల్ల దేశమునకు మహోపకారము జరుగుతున్నది. కాని, చదువు నేర్చుకొన్న జనులందరు చదువుకొనేటందుకు, బీదజనులందరు చదువుకొనేటందుకు, పెద్దపెద్ద తెలివితేటలు లేని సామాన్యజనులందరు కూడా చదువుకొనేటందుకూ, ఆనందముగా చదువుకొనేటందుకూ, బొమ్మలనుచూస్తూ సంతోషిస్తూ చదువుకొనేటందుకూ, చదివి

పారవేయకుండ దాచుకొని మళ్లీమళ్లీ చదువుకొంటూ సంతోషిస్తూ ఉండేటందుకూ, వీలుగా మామూలువాడుక భాషతో, కారుచౌక చందా సొమ్ముతో, చిన్న చిన్న విషయాలతో; అందరికి తెలిసే విషయాలతో, హాస్యసంతోష ప్రసంగాలతో, అందమైన బొమ్మల అలంకరింపులతో, పుస్తకములుగా వచ్చే నెలపత్రికలు తెలుగుదేశమున తక్కువగానే ఉన్నవి. మలయదీవులలో, బర్మాలో, ఇంకా ఇతరదేశాలలో కొంచెము కొంచెము చదువునేర్చుకొన్న తెలుగువారెందరో ఉన్నారు. వారికికూడా, తెలుగు దేశంలోని, కూలినాలి వ్యవసాయం మొదలయిన పనిపాట్లుజరుపుకొనేవారికీ (పెద్దలకే కాదు) కూడా, ఉపయోగపడ వలెననే తలపుతో మేమిప్పుడీ "ఆనందవాహిని" ని ఆరంభించినాము.

హాస్యప్రధానముగా ఈపత్రిక ఉంటుంది. ఇందులో ఎవరినీ నిందించడము వుండదు. ఎప్పటికప్పుడు లోకములో, స్వదేశములో, జరుగుతూఉండే అపూర్వవిషయములే యిందులో నవ్వులాటలతో వెల్లడించడ మౌను. చిన్నచిన్న కథలు, కభుర్లు, మంచిమాటలు, పాటలు, పదాలు, పద్యాలు ప్రకటిస్తాము. ఇది కాంగ్రెసు పత్రిక కాదు, జస్టీస్‌పత్రిక కాదు, బ్రాహ్మణ పత్రిక కాదు, ఆదిమాంధ్ర పత్రిక కాదు. ఏదీకాదుగాని అన్నీఔను. అందరిపత్రికా ఔను. అందరికి అందుబాటుగా ఉండడం కోసం చందా సం॥ 1-కి **రూ 1-0-0** ఒక రూపాయ పెట్టినాము. ఆంధ్రమహాజను లందరు చందాదారులుగా తోడుపడ వలసినదని, ఆనందమును కలిగించే విషయములను వ్రాసి ప్రకటనకు పంపి సహాయపడవలసినదని, వేడుకొంటున్నాము.

# ప్రార్థనము

ఉ. ఉత్పతిలేక జగమ్మున కెదో యొకవేదన దుర్నివారమై
యిప్పుడు; దాని మేలనుచు నెంతుము గీడని కూడ నెంతు; మి
ట్లొప్పును దప్పునుం దెలియ కూగిస లాడెదు మాకు నెమ్మదుల్
చొప్పడఁజేసి తత్త్వగతిఁ జూపి విచారముఁ బాపు మీశ్వరా!

# ఆరువందల జీతగాడి అవస్థ.

సుబ్రమణి అయ్యరుగారికి అక్కౌంటెంటు జనరలు ఆఫీసులో నెలకు ఆరువందల రూపాయలు జీతం. బ్రాహ్మడు పాపం ఎప్పుడూ ఈదురో దేవుడాఅంటూ చింపి గుడ్డలతో ఉంటాడు. చేతులోడబ్బు లేదని అప్పుడప్పుడు క్రింది గుమాస్తాలదగ్గిరా, బంట్రౌతుల దగ్గిరా నాలుగూ మూడూ అప్పుతీసుకుంటూ ఉంటాడు. ఎన్నిసార్లు అడిగినా ఎన్నాళ్లకోగాని వాళ్లడబ్బు మళ్లీవాళ్లకివ్వడం ఉండదు. ఎప్పుడడిగినా చేతులోలేదు; వచ్చింతర్వాత ఇస్తానంటూ ఉంటాడు. ఇంట్లో పిల్లికి భిక్షం ఉండదు. ఈజీతమంతా ఏగోతులో పోస్తున్నాడో అని ఆయన నెరుగున్న వాళ్లంతా అనుకోవడం. పాప మాపెద్దమనుషికి ఉద్యోగ గర్వంలేదు. ఒకనాడు ఆయన స్నేహితుడు పంచాపగేశయ్యరు దగ్గిర ఉండగా గుమాస్తా "నాకియ్యవలసిన మూడు రూపాయలు ఇప్పిస్తారా ఇంట్లో బియ్యంలేదు కొనుక్కోవాలి" అని అడిగాడు. అయ్యరు "చేతులోలేదు, ఇప్పు డెక్కణ్ణించి తెచ్చేది, ఏబాపతైనా చేతిలో రాగానే అడుగు ఇస్తా"నన్నాడు. అది విని :—

పంచాప —ఏమయ్యా ఆర్నూరురూపాయల జీతగాడవు. ఇంకా సంపాదనలుంటైట నీకు, గుమాస్తా ముప్పై రూపాయల జీతగాడిదగ్గర అప్పుచ్చుకోవడమేమిటి? బియ్యం లేదు కొనుక్కోవలె ఇమ్మంటె ఏదో వచ్చింతర్వాత యిస్తానంటావేమిటి ?

సుబ్రి:—ఆరునూరు రూపాయల జీతమన్న మాటగాని చేతులో పైసా ఉండదయ్యానాకు ;

పంచాప:—సత్రాలు, సావళ్లు గట్టిస్తున్నావా ? అప్పులున్నయ్యా? ఏమైపోతోంది సొమ్మంతా ? కొద్దిజీతాలవాళ్లం మేమంతా తిన్నగా గడుపుకోవడం లేదా ?

సుబ్రి —అట్లా అడుగు చెప్పతాను. నెలకు యాభైరూపా యలు ఇంటి అద్దె యియ్యాల్నా? పిల్లల జీతాలకింద యాభై అవు తయ్యా? అమ్మాయి పెళ్లికి కట్నానికి నాలుగువేలు జాగ్రత్తచెయ్యా లిగదా, దానికింద నెలకు రెండువందల చొప్పున ముసుపుమూట గట్టా ల్నా? ఈపద్దు నాకు బ్రతికి ఉన్నంతవరకూ ఉండేటట్టుంది. ఏమంటే ఇదిగాక చిన్నపిల్లలిప్పటి కింకా ఇద్దరున్నారు. ఇంకా ముందు స్థితి ఎట్లా ఉంటుందో!

పంచా:—సరేలే! కూతుళ్లపెళ్లిళ్లకి నాలుగువేలు చొప్పున కట్నం ఇస్తే కొడుకుల పెళ్లిళ్లకు దానికి రెట్టింపు గుంజుతావు. దానికి దానికి సరిచూచుకోందువు గానిలే.

సుబ్ర —బాగుంది! అది మనసొమ్మా! మొగపిల్లలది. దాని మీద మనమాట ఏం సాగుతుంది! నాజీతం డబ్బులకే నా ఆజ్ఞలేదు.

పంచా.—ఓహొూ అట్లాగా! సరే మూడువందలయింది. మిగి లిన మూడువందలు?

సుబ్ర —భోజనపు ఖర్చులక్రింద ఇంట్లో నూరు సమర్పించుకో వలసిందేగదా! నాకు, నాభార్యకు, లైఫ్ఇన్‌ష్యూరెన్సుల క్రింద నెలకు యాభై అవుతవి తెలుసునా? ఇంత ప్రయోజకత్వం ఉన్నా నాకు కెంపు లడ్డిగలేనా అని మాఆవిడతగాయిదాచేస్తే నాల్నెల్లకింద రవ్వలడ్డిగలు కొన్నాను. దానికింద నెలకు యాభై యిస్తున్నానా?

పంచా —ఇది టెంపొరరి కర్చు.

సుబ్రి—అట్లా మరేం కాదు. ఒక టైనతర్వాత ఇంకోటి ఇట్లా ఈనగల ఖర్చు తప్పకుండానే తగులుతోంది.

పంచా —ఇదోవిధమైన నిలవ, సరేలే! ఇంకా నూరున్నయ్యో! ఆ నూరు రూపాయలు ఆఫీసుకు వచ్చేటందుకు, పొయ్యేటందుకు, మధ్యాహ్నం టిఫినుకు, పిల్లలకు నాకు ఆడవాళ్లకు గుడ్డాగుడుసుకు, అమాంబాపతుకు, చెల్లిపోతయి. ఇంకా చెప్పలేదు. మా అమ్మకు

కోడలికి సరిపడక పోవడంచేత ఆవిడ వేరే ఉందా ? ఇంత ఉద్యోగం ఏస్తున్నూ నేను ఆమెకు అన్నానికి ఇవ్వలేక పోతున్నాను. ఆమె మా చెల్లెలింట్లో ఉన్నది. నెలనెలా పదిరూపాయలు పంపుదామను కొంటాను. ఏవో కొన్ని నెలలు తప్ప అన్ని నెలలూ పంపలేకనే పోతున్నాను.

సుబ్బి— ఈ నూరు రూపాయలలో ముందు మీ అమ్మకు పది పంపి తర్వాతనే తక్కిన ఖర్చులు చేసుకోరాదూ ?

పంచా —ఏం చెయ్యమన్నావు ? ఆ నూరు రూపాయలైనా నా చేతిలో ఉంచుకోవడానికి వీలుందనుకున్నావా యేమిటి ! ఇంట్లో యిచ్చివేయవలసిందే. ఆడవాళ్లు అవి వాటికీ వీటికీ అయిపోయినయి అంటారు. మా అమ్మగార్కి పంపడానికి తీసుకుంటున్నానని చెప్పి తీసుకోవడానికి వీలులేదు. ఆ పంపడం రహస్యం. ఆ పదికోసం గుమాస్తాల దగ్గిరా బంట్రోతుల దగ్గిరా అప్పులు చెయ్యడం. సంవత్సరానికెప్పుడయినా, ఎక్కడికైనా, టూరు వెళ్లితే ఆ టి. యే. లో అబద్ధాలాడి, టి.యే. బిల్లువ్రాతలో అబద్ధాలాడడం మాటగాదు — నూరు రూపాయలునస్తే యెనభైయే వచ్చినయి అని యింట్లో అబద్ధాలాడడం మాటనేనప్పది ఇంకా నేబాపతైనా ఏమైనా చేతికివస్తే అప్పుడీచిల్లర చిక్కులు సర్దుకోవడం.

సుబ్బి —ఇదేం కర్మం. ఇంత హోదాలో ఉన్నవాడవు. నీవు సంపాదించిన సొమ్ము నీ చేతులో ఉంచుకోక ఇంట్లో సమర్పించు కోవడమేమిటి? అవసరమైన ఖర్చుకు ఇంట్లో ఆడవాళ్లకు వణకడమేమిటి ? నీజీతంలో నీవు స్వేచ్ఛగా ఖర్చుపెట్టుకోకూడదా ? దానమంటూ ధర్మమంటూ ఎవరయినా అడగవస్తే ఏంచేస్తావు.

సుబ్బి —అవసరమైందేమైనా ఉంటే ఇంట్లో ఆడవాళ్లకు ఇష్టమైతే వాళ్లే జరుపుతారు, లేదాలేదు. వాళ్లుమాత్రం ఏంచేస్తారు. కుటుంబ క్షేమానికేగా వాళ్లు తంటాలు పడేదీని. నాదగ్గర ఉంటే

చిల్లరమల్లరగా ఖర్చులయి పోతయని అంతా వాళ్లకే ఒప్పగిస్తాను. ఆడవాళ్లు జాగ్రత్తగా వాడినట్లు మనం వాడలేము సుమా! ఇంట్లో ఇచ్చివేస్తే మనకే చిక్కు ఉండదు.

పంచా:—ఔను అందరిళ్లలోను మీ యింట్లోవలె అంత సామర్థ్యంగల ఆడవాళ్లు ఉండవలెను. ఉన్నా ఆసామర్థ్యాన్ని సాగనిచ్చే వాళ్లు నీవంటి మొగాళ్లుగావలెను. కాని నీవు డబ్బువిషయంలో గట్టికి చాలే పడుతూఉంటావు! ఎంత సంపాదిస్తే ఏమిలాభము! అనుభ వించే అదృష్టం, ఆనందించే అదృష్టం, ఉండవలెగదా! ఇంతకు ఇప్పుడు గుమాస్తా యింట్లో బియ్యం లేవట! ఆయన కియ్యవలసిన మూడు రూపాయలు యిచ్చి పంపించే మాటచూడు.

సుబ్రి:—ఔను పాపము! చాలారోజు లయింది! ఇంట్లో ఏమన్నా ఉన్నదేమో? అప్పుగా ఇస్తానని అయినా అడిగి తీసు కొనివస్తాను. (లోనికిపోవును.)

---

# వరాన్వేషణ వైభవము.

దక్షిణదేశంలో పెళ్లికొమాళ్లని కుదుర్చుకోవడమంత చావు పని ఇంకోటిలేదు. నిజానికి వరుళ్ల కేమంత కరువా అంటే కరువేమి లేదు. ఎక్కడబడితే అక్కడ వాళ్లు లెక్కలేనంతమంది ఉన్నారు. వాళ్లు లేకనేపోతే ఆడపిల్లలు పెళ్లిళ్లులేక కన్నెచెర లనుభవించవలశే వస్తుందిగదా! మన దేశంలో ఏ జాతిలోను పెళ్లికొడుకులు దొరక్క

పెళ్ళికాని పిల్లలు ఉండనేఉండరు. పుల్లమ్మకు మల్లన్న, లక్ష్మీబాయమ్మకు నారాయణరావు, సోమమ్మకు సుబ్బావధానులు ; ఇట్లా ఏతరం పిల్లకు ఆతరం వరుడు దొరుకుతూనే ఉన్నాడు. వారు కాపురాలు చేస్తూనే ఉన్నారు. ఉన్న అవస్థ అంతా మొదట యీ జతల్ని కుదుర్చుకోవడంలోనే ఉంది. అయితే, ఇందులో పెళ్ళికొడుకుల విషయంలో ఒక్క సదుపాయం ఉంది. అది ఏమిటంటే పిల్ల తండ్రిచేతులో నిండా మూటాముల్లె గనక ఉన్నదా అంటే డబ్బిచ్చి అల్లుళ్లను కొనుక్కోవచ్చును. బడాబడా బుద్ధిమంతులయిన పెళ్ళికొడుకుల్ని ఎందర్నో చూస్తున్నాను. వారెవరుగానీ డబ్బుకు అమ్ముడు పోవడానికి ఏ మాత్రము సందేహమే చెందడంలేదు. దుకాణాలలో అద్దాల బీరువాలలో అలంకరించి ఉంచితేనే కాని ధర రాదంటే వారు అట్లాగే పోయివుండడానికికూడా అభ్యంతరం చెప్పరు. కొందరు వరుళ్లు తమర్ని వేలం పాటల్లో పెట్టడం లేదే అని కూడా విచారపడుతూ ఉంటారు. అయితే ఒక పెద్ద చిక్కుంది. అదేమి టంటారా! ఏదో ఒక చోటికి వెళ్లాము, చూచాము, మనస్సుకు సరిపోయింది. వరుణ్ణికొను క్కొన్నాం, అని చటాపటీగా విషయం తేలడం ఉండదు. వరుళ్లనందర్నీ ఒకచోట మందగాచేర్చి వాళ్లనందరిని తరగతివారిగా క్లాసిఫికేషన్ చేసి, ఈ తరగతి కింత ధర అని చీట్లతికించి, ఒక కేటలాగు తయారు చేసి ఉంచడంగనక కలిగితే యెంతోవీలుగా ఉండును.

అట్లాగైతే ఎవరుగానీ కూతుళ్లకోసం అల్లుళ్లని కుదుర్చుకోడానికి దేశదేశాలు తిరగడం అల్లాడడం ఆకులుమెయ్యడం ఉండదు. కడుపులో నీళ్లుకదలకుండా ఇంట్లోకూర్చుండే ఆ కేటలాగును చూచుకొని తనపెళ్లాం పి. ఆర్. అండు సన్సు నగల కేటలాగులోనుంచి నెక్లెస్ మొదలయిన నగల్ని సెలెక్టుచేసినట్లుగా తానుకూడా అల్లుళ్లను సెలెక్టు చేసుకోవచ్చునుగదా !

చెన్నపట్టం, బెంగళూరు, నీలగిరి మొదలైన చోట్లలో బ్రాంచి ఆఫీసులుగల స్పెన్సరు కంపెనీ వారిమీద నాకమితమైన గౌరవముకలదు. వ్యాపారధోరణిలో వారికిమించినవారీప్రపంచంలో ఉన్నారా అంటే సందేహమే. మొగవాళ్లకుగాని ఆడవాళ్లకుగాని ఎట్లాంటి యెట్లాంటి షోకీలుంటయ్యో, ఏమేమివారు కోంటారో అవన్నీ ఆకంపెనీ వారు సప్లైచేసి తృప్తిచేస్తున్నారు. మోటారుబండ్ల దగ్గర్నుంచి మందులదాకా, తుపాకీలు మొదలుకొని రొట్టెబిస్కత్తులదాకా, మంచము, మెత్త, సోడా, లెమనేడు, వాసనసామానులు, ఉడుపులు, యింకా మీకేసమయమున కేదికావలయునని తోస్తుందో అన్నివస్తువులను ఆ స్పెన్సరు కంపెనీలో కొనుక్కోవచ్చును. అయితే, ఇంకోటుంది. ఇంత గొప్పవ్యాపారనిపుణులు అల్లుళ్లను సేలు చేసే విషయం ఆలోచించకుండా వున్నారెందుకు చెప్పమా! అని నాకే ఆశ్చర్యం వేస్తుంది. ఇట్లా అమ్మడానికి ఏవిధమయిన చిక్కూ ఉండదు. కేటలాగు అచ్చువేయడం తప్ప వేరే ప్రయత్నాలక్కరలేదు. అది ఒక శ్రీమకరమైన పనా?

"ఫోటోలో కనపడే రూపము, పొడుగు అయిదడుగులు నాల్గు అంగుళాలు, రొమ్ము చుట్టుకొలత 33 అంగుళాలు, మంచి దేహపుష్టి; అప్పుడప్పుడు డబ్బున్ను, కానుకలున్ను, కట్నాలున్ను యిస్తుంటే తొందర పెట్టకుండా తన ధర్మపత్నిని ఆదరిస్తూ ఉంటాడు. ఎస్. ఎస్. ఎల్. సి. వెల 2500, కట్నపు వెండిపాత్రలు వగయిరాలు 1500" అని

లేక

"అయిదడుగులు ఒక అంగుళం పొడుగు; చుట్టుకొలత 34 అంగుళాలు, కొంచము మశూచికపు మచ్చలతో కూడిన మొగము, చూపు కాస్త వంకరచూపు, అయితే అదీ ఒక అందంగానే ఉంటుంది; సీనియర్ బీ. ఏ. వెల రూ. 4000. కట్నములకు వెండిపాత్రలు వగయిరా 1500"

లేక

"వాయిదా పద్ధతిమీద విక్రియము; ఫోటోలో ఉన్న రూపము, బీ. ఎల్. పరీక్షకు చదువుతున్నాడు. ప్యాసైతే హైకోర్టు జడ్జి పదవి వరకు లభించవచ్చునని నిరీక్షింపబడుచున్నది. మొట్ట మొదట రొక్కముగా అడ్వాన్సు 5000 రూపాయలున్న తర్వాత క్రింద కనుబరచే వాయిదాల ప్రకారం—————శ్రావణపండుగ లో రూ. 1000, దీపావళి కట్నం రూ, 1500, ఋతుశాంతి ముహూర్తం రూ. 2500, యిట్లువాయిదాల మూలముగానున్న యితర కానుకలు పుచ్చుకొనేందుకు వచ్చేటప్పుడు రెండవ తరగతి రైలు చార్జిన్ని ప్రయాణ ఖర్చులున్న."

* * *

నేను గొప్పగా చెప్పుతున్నాననో, పరిహాసము చేస్తున్నాననో మీరు తలచవచ్చును. అలాకానేకాదు. మీకొక ఆడపిల్ల ఉంటే ఆపిల్లకు వరుణ్ణి కుదర్చడం కోసం దేశాల వెంబడి మూడేళ్లపాటైన తిరిగి తిరిగి దిమ్మతిరిగి ఉంటే నా మాట నిజమని బాగుగా తెలుసు కోగలరు. ఈలోపుగా దేశంలో పెళ్లిగావలసిన మొగపిల్లల లిస్టు మీదగ్గిర తయారవుతుంది. ప్రతి సాలుకు ఇంత ఖర్చు ఇంత జమ, అని యిట్టివివరములతో అపెండిక్సుకూడా తయారవుతుంది. అప్పుడు మీరు మీవలె అల్లుళ్లను వెదికే వారికి హెల్పుచేస్తూ ఉండవచ్చును గదా? వారు మీపై కృతజ్ఞత చూపడమే కాక కొంత ప్రజంటేషన్ కూడ ఇయ్యవచ్చును. ఆడబ్బును కాపిటల్ గా పెట్టుకొని పెళ్లికొడు కుల మార్కెటు ధీమైనది, మీ రేర్పాటు చేయవచ్చును. వ్యాపా రం బాగా సాగించవచ్చును. కాబట్టి అటువంటి కేటలాగు తయారు గావడం ఎంత అవసరమో, దానివల్ల ఎంతలాభం సంపాదించవచ్చునో మీరే గుర్తించవచ్చును.

ముఖ్యముగా ఈ ప్రయోజనము కనిపెట్టే గడచినకొన్నేళ్లనుండి "పెళ్లిళ్ల దలాలీలు" అనే ఒక సంఘమువా రేర్పడియున్నారు. వారిలో కొందరు కమీషన్ యేజంటు అని గౌరవముగల పేరున్న పెట్టుకొనియున్నారు. అయితే వీరిలో ఒక్క వ్యవస్థగాని ఐకమత్య ముగాని యేదిలేదు. వీరికని ఒక వర్కింగ్ ఆఫీసులేదు. వీరిని వీధి వీధికి తిరిగి సామానుల మ్ముకొనే వ్యాపారి వర్గములకు చేరిన వారని చెప్పవచ్చును. వీరు మంచి కుశాగ్రబుద్ధులు. ఒక గొప్ప సంఘములో శీఘ్రముగా మిమ్ము గుర్తించగలరు. ఇంతకు ముందు వారు మిమ్మును చూచియుండకపోయినా, మీరు వరాన్వేషకు లనే విషయము వెంటనే కనుక్కోగలరు. పెండ్లికాని పిల్లల తండ్రుల ముఖాన ఒకవింతచేష్ట వేళ్లాడుతూ ఉంటుంది కాబోలు!

మీరొక టూరింగుబాక్సు చేతపట్టుకొని చైనాబజారు వెంట నాకర్మం ఇట్లాకాలిందిగదా అని చింతిస్తూ పోతూంటా రనుకోండి! దబ్బున ఎవడో ఒకడువచ్చి మీ భుజమును తట్టును. మీరు ఆతణ్ణి చూస్తారు. "ఏమండీ! పట్నానికి మీరెప్పు డొచ్చారు" అని అతడు ప్రశ్నిస్తాడు. మీ రింతకుపూర్వం ఆతణ్ణి చూచెరుగరు. అయినాను ఎగాదిగాచూస్తూ యోచిస్తూ ఉంటారు. "మీ పిల్లకు వివాహం అయిందా" అని మళ్లీ అత డడుగును. "లేదు" అని మీరు బదులుచెప్పి, పిల్ల నాకుందని ఏలా వీరికి తెలిసింది అని నిర్భ్రాంత పోతారు! మీరు గుక్కతిప్పుకొనేటంతలోగా అతడు మళ్లీ "ఒక వరుడున్నాడు. వస్తారా చూతాం" అని ప్రశ్న చేస్తాడు. ఇట్లన్న వెంటనే మీకు ఒళ్ళు పూరించి పులకలెత్తుతుంది. "చూడవచ్చు నా యేం తప్పక చూడవలెను సుమా!" అని వుత్తర క్షణం లోనే అతణ్ణి మీదగ్గరి బంధువుగా భావించి మీయొక్క యోగ క్షేమ ములన్నిటిని చెప్పనారంభిస్తారు.

"ఒక వరుడే కాదు! యెందరోవరులు నా చేతికింద ఉన్నారు. అందరిని అన్నిటినీ చూడవచ్చును" అని ఆతడంటాడు. వెంటనే ఒక బండికుదుర్చుకొని వీధివీధిగా తిరిగి ఆ సీజనులో అమ్మకానకు వచ్చి

వుండే వరులను ఒకరి వెంబడి ఒకరినిగా అందర్నీ చూచివస్తారు. అంటే వరుల తండ్రులను చూచివస్తారన్నమాట. వరులను ఎదురుగుండ చూచుటో మాట్లాడుటో లేదని చెప్పవలసిందిలేదు. ఒకవేళ మీరావరుని తండ్రితో మాట్లాతూవుండేటప్పుడు, ఆవరుడు తన కేమీ అందులో జోక్యంలేనివానివలె టెనిసు బ్యాటుచక్క చేసుకొంటూనో పిల్లలతో ఆడుకొంటూనో ఒకమూలను కూర్చొని గమనిస్తూ ఉంటాడు. అప్పుడా వరుని మీరు క్రీగంటితో చూచుకోవచ్చును. ఒకవేళ పొరుగింటి అబ్బాయినిచూచి మీకు రాబోవు అల్లుడని తలంచుకొని పెండ్లిమాటల్ని సాగించడమూ సంభవించ వచ్చును. ఇదియిట్లా ఉండగా ఒకొక్క వరునికి సంబంధించినవారి దగ్గరనుంచి కావలసిన వివరములనన్నిటిని, ముఖ్యముగా వెలల వివరములు తెలుసుకొని, జాతకాలనన్ని పుచ్చుకొని జేబులోనుంచుకొని రాత్రి పన్నెండు ఘంటలకు యిల్లు చేర్తారు.

ఇట్టి వరాన్వేషణ రీతులను పరిశీలిస్తే అవి కొన్ని పద్ధతులలో ఇమిడి పోతాయి. అందులో ఒక పద్ధతి యిది.

కాలేజిలలో చదువుకొని ప్యాసైన ఒక పిల్లవాడు. అతని తండ్రి బాగా చదువుకొన్నవాడే. మీతో యితడుకూడా సహాధ్యాయిగానుండవచ్చును. ఇతడు మంచి పలుకుబడలో నుండేవాడు మంచి మర్యాదస్తుడు, మంచి స్వభావముగలవాడు కూడాను. ఇతడు గొప్ప సంఘ సంస్కర్తగా ఉండవచ్చును అని అతని మాటలతీరులోనే తోచును. అట్టివారిని మీరొకసమయంలో చూచేటప్పటికి గడచిపోయిన కాలేజీరోజులనుగూర్చి ముచ్చటించడానికి మొదలుపెడుతారు. ఆహా ఆనందమయిన అట్టిదినాలు యికరాపోతయ్యా! అని ఏకాగ్రచిత్తులై అప్పుడు అతనితోకూడామీరు ఆనందిస్తూ వుంటారు. "పోయినాయండీ! పోయినాయి, అట్టి దినాలు మళ్లీయిక ముందుజన్మలోనే" అని ఆస్నేహితు డంటాడు. అయిదు నిమిషాలు యిట్లు మాటలు మౌనముగా గడపుతూ వుంటారు. పిదప మీరిట్లు మాట్లాడ

డానికి మొదలెడుతారు. "అది పోనీండి; మీ అబ్బాయి విషయ మేమి? యీ యేడు వివాహ ప్రయత్నంకద్దా?

"సరియైన సంబంధం కుదిరితే చెయ్యాలసిందే ఎందుకు మీ రడగడం?"

"నాకోపిల్ల వున్నది లెండి. మన్లో ఒక సంబంధం పొసగితే మంచిదనుకొంటాను. అందుకు మీ రేంగాతలుస్తారు"

"ఏమి తలుస్తానండీ? మీరు చెప్పడం బాగానే వుంది. మంచి సంబంధమే మనయొక్క పాత స్నేహానిబట్టి ఆలోచిస్తే; యీ సంబంధం కుదిరితె దీనికంటే సంతోషమేముంది"

"భగవంతుడు ముడిపెట్టాడంటే మంచిదే" అని మీరంటారు. అయితే దేవునిమీద భారంవేసి ఉండడానికి మీకు మనస్సురానంటుంది.

"ఉణ్ణియ్యండి లౌకికవిషయం అని ఒకటున్నదే దాన్నిగురించి మీ రేమంటారు" అని అతణ్ణి మీరు అడుగుతారు. వెంటనే మీ స్నేహితుడికి కోపంవస్తుంది. అట్లా కోపించుకొని,

"లౌకికమూ, వైదికమూ, ఆమాటలన్ని నాచెవులో పడవేయకండి. మనసంఘం అన్యాయముగా యిట్లు పాడౌతున్నది. పెళ్లిళ్ల నడ మొక వ్యాపరంవలె సాగుతున్నది. నేనెప్పటికిన్ని అట్టా కేవలము నీచంలో ప్రవర్తించను. లౌకికమనే మాట యెత్తకండి. మీకిష్టమైన కట్నాలు యివ్వండి. నావల్లైనంత నేను చేస్తాను. అంతే"

"తమ విషయంలో మీరిట్లా సెలవియ్యడం బాగానే ఉంటుంది. అయితె మీ యావిడ :—

"ఆవిడా, గీవిడా, మా యింట్లో నేను చెప్పేటట్లె అందరు నడుస్తారు. అయితె మా ఆవిడ సంగతి మీకు తెలియదు"

వారి భార్యసంగతి మీకెట్లా తెలుస్తుంది. యేమిన్ని తెలియదు. కాబట్టి ఒక బరువు తీరిందని భావించి లోలోపల సంతోషిస్తారు.

తర్వాత, మీ స్నేహితుడి భార్య మన్నాడుసాయంత్రం అయిదు ఘంటలకు పిల్లను చూడడానికి మీ యింటికి వచ్చేటట్లు ఏర్పాటుచేసికొని వెడతారు మీరు.

మీకు మన్నాడు పొద్దుగూకడం ఒక నిమిషం ఒక యుగంగా ఉంటుంది. ఎప్పుడా అయిదు గంటలు కొట్టబోయేది అని! వసారాలో కుర్చీమీద కూర్చుండి వారిరాకను వీధివెంబడిపొయ్యే మోటార్లలోను జట్కాలలోను వంగిచూస్తూ ఉంటారు. యేపని తోచక యింటికి బయటికి దేవులాడుతూ ఉంటారు. మీ కూతురున్ను అటు యిటు తిరుగులాడుతూ ఉంటుంది. ఆవిడ ఎంత అలంకారాలు చేసుకోవాల్నో అంతాచేసుకొని ప్రకాశిస్తూ ఉంటుంది. మీ భార్య అంటేనా ఆవిడకూడా మంచి విలువగల పట్టుచీర గట్టుకొని రవల కమ్మలు ధరించి అద్భుతమగు సౌందర్యముతో జగన్మోహినివలె యిటు అటు తిరుగుతూ ఉంటుంది. అప్పుడామె అందమునుచూచి పవడంపు పెదవులను ముద్దు పెట్టుకోవాలని మీ మనస్సున ఆశాతరంగములు పైపై ఉప్పొంగుతూ ఉంటవి. అయినను ఆవిడ పనులు పాటలు చూచుకొనడంవల్లనున్ను పిల్లలు యిటు అటు పారాడుతూ ఉండడం వల్లన్నును కోరిక తీర్చుకోవడానికి మీ కవకాశం లేకపోతుంది. ఇదంతా ఇట్లా ఉండగాఎనిమిదేడ్ల కుఱ్ఱాడు "వారింకా రాలేదేం? ఎప్పుడు వస్తురు" అని ప్రశ్నచేస్తూ మీకు తొందరకలిగిస్తూ ఉంటాడు.

తుట్టతుదకు, వాకిట్లో మోటారుబండి కూశేకూత వినవస్తుంది. నాన్నా! వాళ్లే, వాళ్లే అని అరుస్తూ మీ పిల్లవాడు యింట్లోకి వచ్చి "అమ్మా! యిదిగో వచ్చేశారు, వచ్చేశారు" అని చెప్పుతూ అసందర్భముగా తలుపు వేసుకొని నాళ్లను చూడడానికి బయటికి వస్తూ ఉంటాడు. అప్పుడు మీ యావిడకు చురుకుతనం యెక్కువౌతుంది. అప్పు డక్కడ ఉండే వస్తువు లిక్కడ పెట్టడం, యిక్కడివి అక్కడ పెట్టడం యిట్లు త్వొందరత్వొందరగా అవీయివీ సద్దుకొంటూ ఉంటుంది. ఇంతలో బండి వాకిట్లోకివచ్చి నిలుస్తుంది. దానిలో నుండి ఒక ఆవిడానూ యిద్దరు ముగ్గురాడపిల్లలన్ను దిగుతారు. వారి సొమ్ములు, చీరలు మెరుస్తూ ఉంటై. వసారాలోనుండే మిమ్మల్ని చూచి ఉచితంగా ఉండే సిగ్గుపాటుతో లోపలికి ప్రవేశిస్తారు. మీ యావిడ వారికి స్వాగతమిచ్చి నట్టింట కూర్చోపెడుతుంది. తర్వాత అందరూ సంభాషణ కారంభిస్తారు.

* * * *

ఇంతలో, మీరు మోటారు డ్రైవరొద్దకుపోయి మాట్లాడడానికారంభిస్తారు. అప్పుడా డ్రైవరు మీతో "అయ్యా! మీ స్నేహితుడువారి భార్యాగారూ యింట్లో ఏమ్మాట్లాడుకొన్నారంటే 7,000 రూపాయలు వరకు వరదక్షిణయిస్తే బాగుంటుంది. అదిన్ని పిల్ల మనకంటికి పట్టి ఉంటేనే; అనుకొనా" రంటాడు మీతో డ్రైవరు.

డ్రైవరు :—"చాల పేరాసగలవాడండి, సార్! ఒక సబ్ జడ్జి 4,000 రూపాయ లిస్తానని వస్తే ఆయనతో "యింత గొప్ప ధనవంతుడు 4,000 రూపాయలేనా అని మా యజమాని ఒప్పుకోక పోయినాడండి.

మీరు :—"నీవు చెప్పేది నాకు నమ్మకంలేదు. ఈ మాదిరి విషయాల్లో తమకంత పట్టింపు లేదని నా స్నేహితు డన్నాడేమరి నాతో?"

డ్రైవరు :—ఆలా అన్నాడా ? అబ్బె! వారిసంగతి మీకు తెలియదు సార్ ! వారట్లా మాట్లాడేవాడుక. తన పెద్దకొడుక్కి 6,000 రూపాయల వరదక్షిణ తీశారండి. అయ్యా ! నేనిలాచెప్పానని వారితో అనేరు సుమండి. సార్ ! ఆయనెట్లాపోతే నాకేంకావాలి

*　*　*　*

గంట సేపటికి తర్వాత వచ్చినవారందరూ వెళ్లిపోతారు. అప్పుడు మీ యావిడ పెదవులు వెళ్ళబెడుతూ మీ దగ్గరకు వస్తుంది.

"మంచి సంబంధాన్ని వెతికారు. అమ్మో! యింత పేరాన గలవాళ్లని నేను చూచియెరుగను. పెద్ద కొడుక్కి 6,000 రూపాయలు తీశారట. మన పెద్ద అమ్మాయిక్కాను మనమేం వరదక్షిణ యిచ్చాము. అదీ అడిగింది నేనూచెప్పాను. అప్పుడు దాని మొఖం యెంతైందో చూశారా ? చాలు చాలు, మనకు తగిన సంబంధం కాదు. ఒద్దనే ఒద్దు"

మీరు అశ్రుశ్వాసాలుడిగి నిర్వ్యారపడి పోయి మానవజాతియొక్క చెడ్డగుణాలనుగూర్చి మరికొన్ని విషయాలనుగూర్చి చింతించడానికి మొదలెడతారు.

మర్నాడు ఉదయాన మీస్నేహితుడి దగ్గిరనుండి ఉత్తరంవస్తుంది అందులో యిట్లుంటుంది—

"ప్రియమిత్రమా,

తమ కుమార్తెను నాభార్య చాలా మెచ్చుకొంటోంది. ఆపిల్ల మిక్కిలి అందకత్తెట. దాని స్వరము కోకిలస్వరమట, అని ఎంతో సంతోషిస్తోంది. కాని నా కాభాగ్యం లేనట్టున్నది. భగవంతుడికి యిష్టంలేదు కాబోలు. జాతక పొంతనము ఏమాత్రం సరిగాలేదంటున్నారు. నా దౌర్భాగ్యము చూడుమిట్లుంటుంది. మీ కొమార్తె

కింకను గొప్పచోట్లో వరుడు లభిస్తాడనడంలో సందేహామేమి ? నేనొక్కణ్ణే మోసపోతినను మాట నెప్పటికిని మఱచుటకు వీలులేదు.

ఇట్లు
తమ మిత్రుడు.

♦ ♦ ♦ ♦

సరే ; పై చెప్పినది అది యొకవిధము. మరియొక విధమైన వరుడు , ఎట్లంటే వాని తండ్రికూడా బాగా చదువుకొన్నవాడే ? అయితె పిల్లవానికొక మేనమామకూడా ఉన్నాడు. కుబేరుని సంపదలంతా తెచ్చియిచ్చినా అతణ్ణి తృప్తి పరచడానికి సాధ్యంగాదు.

మూడవది మరియొక విధం. వరునికి తండ్రి ఉండడు. విధవ తల్లి ఉంటుంది. ఆవిడ తనకొడుకును పాతకాలపు ముద్దు ముచ్చట్ల బొమ్మకు మల్లే భద్రపరచుకొని పదిలముగా కాపాడుకొంటూ ఉంటుంది. వేడుక వస్తువులను కొనుక్కోవడానికి ముచ్చటపడే వారెవరైనా వచ్చి గొప్ప ధరయిచ్చి కొనుక్కోక పోతారా అని ఆయమ్మ నిరీక్షిస్తూ ఉంటుంది.

ఇంకా అనేకవిధా లున్నయి ఈ వరాన్వేషణలో ; ఇట్లే కన్యాన్వేషణలో కూడా ఉన్నయి. అయితే వాటినన్నింటినీ విస్తరించి చెప్పడంవల్ల ఏమిలాభముగాని ఇంతకుముందు చెప్పిన రీతులలో ఎందులో చేరినా, అందరికీ సరికలిశే దుర్గుణం ఒకటి ఉంటుంది. అదే, ఎక్కువ ధరకు వరుణ్ణి విక్రయించ వచ్చుననే ఆశ. ఇట్టి పేరాశ లేని ఒకవరుణ్ణిగాని, లేక అట్టి వరుడి తలి తండ్రులనుగాని మీరీ దక్షిణ దేశంలో చూడగలమనుకొంటిరా ఆది వ్యర్థమైన తలపోత. అది పట్ట పగటి స్వప్నవార్త.

అని మూదావిడ పత్రిక " ఆనంద వికట " అంటున్నది.




ఒక చాదస్తం బడి పంతులు "ఎవరికైనా తుమ్ము వస్తే



మీరు చేతులు జోడించి "మీకు శతాయుస్సు, దీర్ఘాయుస్సు అని చెప్పి దేవుడికి మొక్కవలసింద"ని పిల్లవాళ్లకు బోధించాట్ట. ఒకనాడు తన యింటి నూతిలో పడిపోయిన చెంబును ఎత్తడానికి బడి పంతులు తన నడుముకు పెద్ద చేంతాడు కట్టుకొని బడి పిల్లవాళ్ల సహాయంచేత నూతిలోదిగెను. ఆచెంబును మెత్తుకొని పైకి వస్తూ ఉండగా పంతులికి తుమ్ము వచ్చింది. తుమ్మాడు. పంతుల్ని పైకిచేదుతూ ఉన్నశిష్యులంతా చేంతాడును వదలేసి చేతులుకూర్చి దండాలు పెట్టి "దేవుడు మీకు దీర్ఘాయుస్సు నిచ్చుగాక" అని అన్నారు.

*  *  *  *

ఆలు, మగడు.

భర్త—ఇంకా వంట కాలేదూ! కాకుంటే నేను హోటలుకైనా వెళ్తా.


భార్య—పది నిమిషాలోర్చుకోరూ!

భర్త—అయితే పదినిమిషాల్లో వంట ఔతుందా! ఏమిటి?

భార్య—కాదండీ! కాదు!! నేను తమతోకూడ హోటలుకే వచ్చేస్తా.

న్యాయాధిపతి —నీవు సారా తాగి ఉండినప్పుడేనా ఆవిడను ముద్దెట్టుకొంటివి.

తాగుపోతు —అవునండీ ఆవిడ మొహాన్ని చూస్తారంటే నేను చెప్పేది సత్యమని గ్రహిస్తారు.



♦ ♦ ♦ ♦

న్యాయాధిపతి —నీవేదిరైనా చెప్పుకోవలసి ఉంటే చెప్పుము.

ముద్దాయి —ఏలిన్నోరి ముందు నేనేమి శెప్పుకోగల్నండీ! నేనాయన పెళ్లాం నగల్నెత్తుకు పొయ్యేటప్పుడు ఆయన గుర్రుమని గుర కెడుతూ నిదరోతుండాడే ఇప్పుడు నాకళ్లార దొంగిలించడం శూశా నంటుండాడు; ఎట్టి అబద్దంగాదండీ దేవరా! ఇట్లాంటి అబద్ద సాచ్చెం నమ్మి నన్ను శిచ్చిస్తారా బాబు!

* * * *

బాట

తిమ్మన్న —ఎందుకీ బాట వంకరగా ఉందండీ.

కొమ్మన్న —నేరుగా ఉంటే అదేం నేరుగా ఉందండీ అని అంటారేమొ అందుకే ఆలా ఉందండి.

♦ ♦ ♦ ♦

బడి పంతులు.—మంచి పసిమివన్నెగల బాలుణ్ణిచూచి—అరటి పండు తోలును తోశి తొక్కేశి నట్టున్నావురా నీశరీరమూ నువ్వూను!

పిల్లవాడు —అవునండి! ఇవ్వాళ రెండరటిపళ్లు తిని తోళ్లు తోశేశానండి! అందులో ఓతోలును చూడకుండా తొక్కేశా నండి! తొక్కేశితేను ఆతోలే నన్ను తోశి జలదారిలోకి తొక్కే శిందండీ.

ఒక యజమాని, అప్పుగా తన సేవకుడు తింటూ వచ్చిన హోటలువాని లెక్కను పైసలు చేయుటకు తలచి హోటలు యజమానిని పిలిచి అయ్యా! వీడెంత తిన్నాడో ఆ లెక్కను చెప్పండీ అని అడిగెను.



హోటలు యజమాని — లెక్క పుస్తకమును చేతపెట్టుకొని ఒక కప్పు కాఫీ ఒక అణా డిటో. ఒకటి ఒక అణా, డిటో ఒకటి ఒక అణా, యింకొకడిటో.

పనివాడు —అమ్మమ్మో! సామీ! ఇదేమో నాకు తెలీదండి బాబూ! నేను కాఫీ తాగినమాట నిజం. అంతేగాని, ఆడిటో-ఒకట్లు ఏమిటో నేను తిని ఎరగనండి! కంటితోనైనా చూచెరుగనండి! అన్యాయం! ఇట్లా అబద్దాల పద్దులురాశి బాకీ పెంచాడండీ! అని నోటిమీద కడుపుమీద బాదుకొనెను.

* * * *

## ఉపన్యాసం.

ఒక యంబ్రహ్మ వీధిలో వేదాంతోపన్యాస మిచ్చి ఇంటికి వచ్చి యిరుగున ఉన్న అధికప్రసంగి పంతులు బావతో ఇట్లనెను. బావా! యింతసేపా బండ గాడిదలదగ్గిర గొంతి కెండేటట్టు అరిచి వచ్చానోయి!

అధికప్రసంగి.——అంచేతనే కాబోలు ఉపన్యాసంలో నడమ నడమ వాళ్లని అన్నలారా! అన్నలారా! అని అడ్రసు చేస్తూ వచ్చావు!

### ఇన్‌సాల్వెంటు.

న్యాయవాది —అన్నిటికీ లెక్క చెప్పరుగాని తతిమ్మా మూడు వేల రూపాయలేలా కర్చుచేశారండీ.


ఇన్‌సాల్వెంటు —అది ఆలాగే ఏలాగో కర్చు అయిపోయిందండీ.

న్యాయవాది —అన్ని కర్చులకు లెక్క వ్రాసిరిగదా దాని కెందుకు లెక్క వ్రాయలేదు, మర్యాదగా చెప్పండి, ఎవరికిచ్చారో? ఎందుకు ఖర్చయిందో!

ఇన్‌సాల్వెంటు —అన్యులకెవ్వరికి యివ్వలేదండీ! వకీళ్లకే యిచ్చి యేడ్చాను.

* * * *

జాతివాడు —గాడిద కొడకా! పో! నరకానికి. ఇక్కడకి నిలవబోకు!




సేవకుడు —నాలుగు రోజులు తాళి ఆజాతివానిముందు సలాముచేసి నిలుచును

జాతివాడు —ఓరీ మొద్దూ! వింకా నరకానికి వెళ్లలేదేం!

సేవకుడు —దొరగారూ! నరకంగేటుదాక వెళ్లానండీ అక్కడ మీలాంటి తెల్ల దొరలే గుంపులు గుంపులుగా నిల్చున్నారండీ! నల్ల వాళ్లని లోపలికి పోనియ్యరని, తెలుపు నలుపు రంగులభేదం అక్కడ తంటా తెస్తూ ఉన్నదనీ చెప్పి నన్ను తిరగ్గొట్టినారండీ!

## క్రాసు పరీక్ష

ముద్దాయితరఫు వక్కీలు —అమ్మగారూ! వారు మిమ్మల్ని నిర్బంధించి ముద్దెట్టుకున్నారని గాదూ మీరనేది?



ప్రియాది —అవునండి

వక్కీలు —వారి పొట్టికీ మీ పొడుక్కీ ఆలోచించి చూస్తే యిది సాధ్యమైనపని అని నమ్మటానికి వీలు లేకుండా ఉందే.

ఆవిడ —ఎందుకు వీలులేదూ! ఆయన పీటమీద ఎక్కి ఉండగా నేను దగ్గిర వంగి ఉండగా ఎందుకు వీలులేదు?

న్యాయాధికారి —అట్లాగా రెండు ఏర్పాట్లూ జరిగినయ్యా

* * * *

## చిత్రకారుడు.

చిత్రకారు డొకడు చిత్రం వ్రాస్తానని మురుస్తూ రోజల్లా అదే నిగా కూర్చుండి వ్రాశాడు. ఎగాదిగాచూచుకొని సంతోషించి దాని ంద తనపేరు వ్రాసుకుంటున్నాడు అదిచూచి

స్నేహితుడు —ఎందుకు నీ పేరువ్రాసుకుంటావు చిత్రంపేరు ాయి, అది అవసరం.

చిత్రకారుడు —ఇంత చక్కగా వ్రాశానే నాపేరు ఉండవద్దూ! నేను వ్రాశానని తెలియవద్దూ?

స్నేహితుడు:— ఈ చిత్రం నీవు వ్రాశిందని అందరూ స్పష్టంగా గుర్తించగలరు. నీప్రతిభ అందులో ప్రతిభలిస్తూనే ఉంది. కాని అనేకులు నీ ఉద్దేశం ఎరగనివాళ్లు ఆచిత్రం కాకి అనుకొంటారు. నీవు వ్రాశింది చిలక గాని కాకిగాదు అని తెలియడానికి దానిపేరు కింద ఉండవలెను.

* * * *

పోస్టు మేన్.

పోస్టుమేన్ ఉద్యోగానికోసం వచ్చిన ఒకణ్ణి పరీక్షించుటకై తపాల ఉద్యోగస్థుడొకడు "భూమికిని సూర్యునికిని యెంతదూర ముండును" అని అడిగెను.

వాడు —"అక్కడికల్లా పోయి ఉత్తరాలు బట్వాడా చెయ్యటానికి నావల్ల కాదండి వేరే యెవరైనా చూచుకోండి" అని చెప్పుతూ తిన్నగా వెనక్కి తిరిగాడు.

* * * *

మనిషి గబ్బిలం

ప్రసంగి :—"మనిషి గబ్బిడాయనే" పట్టం యెవరికి చెల్లుతుందో తెలుసునా?

అధికప్రసంగి.—డబ్బు కావల్నంటే స్వరాజ్య పార్టితోను, ఉద్యోగం కాల్నంటే జస్టిసు పార్టితోను, రెండూ కుదిర్నయ్యంటే మిత వాదులతోను సమయానికి తగ్గట్టు మారిపొయ్యే మహాత్ములకే "మనిషి గబ్బిలం" అనే పట్టం చెల్లుతుంది.

## మందు

సోమరి సన్యాసి —ఆకలి దప్పిక లేకుండా ఉండడానికి మందు ఇస్తాను. అమ్మా! యీ పూట యింత ప్రసాదంపెట్టు మాతల్లీ! ఆకలితో ఆగలేకుండా ఉన్నాను.



అమ్మగారు —అయ్యా! ఆమందు ఇంకొకళ్లకిచ్చి మీ రెందుకవస్థ పడుతారు మీ రేపుచ్చుకోండి మాకుమందూవద్దు మాకూవద్దు ఇంట్లోయిబ్బందిగావుంది దయచెయ్యండయ్యా!

* * * *

ముద్దాయి —వాడు నోటికొచ్చిందంతా తిట్టాడండీ కాబట్టి ..

న్యాయవాది —ఏమని తిట్టాడు ?

ముద్దాయి —గొప్పవారిముందుగా ఆ చెడ్డ మాటల్ని ఏలాండీ చెప్పటం

న్యాయవాది —అయితే న్యాయాధిపతి చెవులో మాత్రం చెప్పిరా.

* * * *

## అవ్వ—నౌకరు.

కట్టెలు దేరా శివ్వ ! నా కాలు నొస్తుం దవ్వ !
గుడ్డ లుతకరా శివ్వ ! నా గుండె లదరుత్తై అవ్వ !
నీళ్లు తేరా శివ్వ ! నా ఒళ్లు వంగదో అవ్వ !
వాకి లూడ్వరా శివ్వ ! నా కాక లొత్తోం దవ్వ !
అన్నం తినరా శివ్వ ! నే సందుకు సిద్ధం అవ్వ !

# బాలశిక్ష

బాలుడా! నీవు తెలుగువాడవు. అనగా ఆంధ్రుడవు. తెలుగునకే ఆంధ్రము అని మారు పేరు. తెలుగుభాష మంచి రుచిగల భాష. తెనుగు తేట— అన్న వాడుక విన్నావా!

తెలుగు వాడవైనందుకు నీవు ముఖ్యముగా ఈక్రింది వి నేర్చుకోవలెను సుమా!

సుమతి శతకము పద్యాలు, వేమన్న పద్యాలు, దాశరధి శతకము పద్యాలు, వేణుగోపాల శతకము పద్యాలు,

భాగవతములో ప్రహ్లాద చరిత్ర, గజేంద్ర మోక్షము,

త్యాగరాయ కీర్తనలు కొన్ని, రామదాసు కీర్తనలు కొన్ని,

చక్కని గుండ్రని దస్తూరీ,

ఈ మాత్రమైనా నేర్చుకొనకపోతే నీవు తెలుగు భాష రుచిని తెలుసుకో జాలవు.

గీ. ఆంధ్ర భాష అమృత ; మాంధ్రాక్షరంబులు
ముద్దులొలుకు గుండ్రముత్తియములు
ఆంధ్ర దేశ మాయురారోగ్య వర్ధక
మాంధ్రజాతి నీతి ననుచరించు.